పీఠిక

ఆరోగ్యార్థ మొనరించిన భాస్కరస్తుతి యగుట నిది యారోగ్యభాస్కరమని యనంబడియెను. 222 పద్యములతోఁగూడిన యొక యల్పగ్రంథము గాని యెక్కువది కాదు. ఈపద్యములైనను సర్వసంస్తవయోగ్యములైనవి స్వల్పము. ఒక్క స్వస్థతకే సంబంధించినవి చాల. ఇట్టి చిట్టిపొత్తమునకుఁ బీఠికకూడ వ్రాయుట యనవసరము. పైపెచ్చు హాస్యాస్పదము. గ్రంథరచనాకారణము మొదలైనవన్నియుఁ బద్యములలో వివరింపఁబడియున్నవి. నా యనారోగ్యమును బ్రకృతము చాలవఱకుఁ గలిగిన పూర్ణారోగ్యము భాస్కరప్రసాదమూలమగుటయే దీనిరచనకు ముఖ్యకారణము. అట్టి ప్రసాదరావుగారియెడలఁ జూపవలసిన కృతజ్ఞత యంతయు గ్రంథమందే చూపియుండియుఁ దనివిచాలక మఱికొంత మిత్రలేఖల ద్వారమునఁగూడఁ జూపఁదలఁచితిని. నా యనారోగ్యమునకుఁ బరితపించియుఁ దగు సాయ మొనర్చియు నున్న మిత్రులయెడలఁ గూడఁ గృతజ్ఞుఁడనగుటకును దన్మిత్రలేఖలుమాత్ర మిందుఁ గొన్ని ప్రకటించుచున్నవాఁడను. ఇదియే దీనికి నాపీఠిక. అందు ముందు కథానాయకునిలేఖయే ప్రకటీక్రియమాణము.

—♦ మిత్రలేఖలు ♦—

అమలాపురము, తూ॥ గో॥ అంగిరస్సం॥ జ్యేష్ఠ బ ౧౦ 28-6-1932

మీ రనారోగ్యముగా నుండుచున్నట్లును వ్యాధి మిమ్ముల నెన్నఁ జాలరోజుల నుండి పీడించుచున్నట్లును నింతవఱకు...కుదురనట్లును నభినవసరస్వతి తెలుపుచున్నది. ఆషాఢ శు॥ ౫ మొదలుకొని గోదావరీపుష్కరప్రారంభమగును. పుష్కరము పేరుచెప్పియైనను నొకసారి యిటకు సకుటుంబముగా వచ్చి యొక పక్షమైన నాయొద్దనుండి మీరోగమున కనుకూలమగు మందు సేవించఁగలందులకుఁ గోరుచున్నాను. ఇటులొనర్చినఁ దీర్థము స్వార్థముఁ గలసివచ్చును. మీవంటివారి కాతిథ్యమిచ్చుట కన్నోదకములకుఁ గొదవలేదు. మీరు మిత్రులు బంధువులు గురువులు నగుటచే మాయింటి నింత ప్రసాదము పడయుటకు నేను గోరకుండనే మీకు వాక్కు కలదు కావున వెంటనే బయలుదేరి వచ్చి నాకోరికను దీర్చి మీరు నిరామయులగుదురుగాకయని కోరుచున్నాను...రాక కెదురుచూచుచుందును ... రాజమండ్రినుండి స్టీమరుమీఁద బొబ్బర్లంక వచ్చి యటఁ గారెక్కిన మా గుమ్మములో నిలుచును... ప్రసాదరావు.

త్రిలింగ కార్యాలయము ... మద్రాస్

అయ్యా! శ్రీముఖ సం॥ ఆషాఢ శు ౬ (29-6-33)

నమస్కారములు ... ఈమధ్య జబ్బుచేసినందునఁ బత్రిక నిలిచినందుకు విచారపడుచున్నాను. త్వరలో నారోగ్యముకలిగి యింకను గొంతకాలము సారస్వతసేవ చేయుదురని యెంచుచున్నాను ...

వావిళ్ళ వెంకటేశ్వరులు.

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.
శ్రీముఖ సం॥ ఆషాఢ బ 3 (10-9-33).

... బహుప్రణామపూర్వము విధేయుఁడు చతుర్వేది అమరేశ్వరుఁ డొనర్చు విన్నపములు. ప్రకృతము ... ఏతన్ముద్రాక్షరశాలయందు మేనేజరుగా నొకింత కఠిన సరణి వ్రాయవలసివచ్చుటచే నన్ను మన్నింతురుగాక ... ఎట్టివిపత్ప్రవాహములు నిరోధించినను దాటఁజాలి యిరువదియాఱు సంవత్సరములనుండి యాంధ్రదేశమం దెల్లెడల వ్యాప్తమైన మీ యభినవసరస్వతి యిట్టి మతవిప్లవసమయమున నిలిచిపోవుట సనాతనధర్మావలంబుల దౌర్భాగ్యమనకతప్పదు ... మొదట మీయారోగ్యస్థితి దెలుపుచుఁ బత్రికానిర్వహణవిషయమై వ్రాయుఁడు. కాలపరిస్థితినిబట్టి ముద్రాక్షరశాలల నిర్వహించు టెంతయు నాయాసకరముగానున్నదికాన మీరీయవలసిన పైకమును జరూరుగాఁ బంపఁ బ్రార్థితులు ... ఇంతకంటె హెచ్చుగా వ్రాసి దీర్ఘవ్యాధిజర్జరితమైన మీహృదయమును నొప్పింపఁజాల.

నూజవీడు
శ్రీముఖ సం॥ ఆషాఢ బ 4 (11-7-33)

ఆర్యా!

మీ దేహారోగ్యము చక్కగా లేదని తెలిసి మాకందఱికిఁ జాలకష్టమాయెను. మీ మిత్రవైద్యసహాయముచేఁ ద్వరలో నారోగ్యము కలుగునని భగవంతుని బ్రార్థించుచున్నాను.

ఇః యే నమస్కారములు
చేబ్రోలు రాజగోపాలరావు.

గుంటూరు
శ్రీముఖ సం॥ ఆషాఢ బ 5 (12-7-33)

... అంతటంతటఁ బ్రసాదరావుగారియొక్కయు మీయొక్కయు క్షేమము వ్రాయఁ బ్రార్థింతును. మీ కిప్పట్లున శ్రీవారి వైద్యమే సర్వథా శ్రేయస్కరము. కొంచెము వ్యవస్థ పట్టినను బునరారోగ్యమున కింతకన్న శరణములేదు. ఆరోగ్యమును గల్గితీరును. మీ యుపాస్యమాన దైవము మిమ్ముఁ దోసిపుచ్చఁడు. నేనును యథాశక్తి నాయిష్టదైవమును మీనిమిత్తమై ధ్యానించుచుందును.

శా॥ మిత్రేందుప్రభృతిగ్రహంబులకు నీమేరన్ నివేదించి స
న్మైత్రీవల్లభునిం బ్రసాదభిషజున్ మన్నించి యానాఁడు సౌ
మిత్రిన్ శీఘ్రము యుద్ధరించినటు లీ మేదిన్యమర్త్యాగ్రణిన్
మిత్రున్ బాంధవు బాలసంతతిని సామీరీ! కృపం బ్రోవుమా.

...శిష్టా హనుమచ్ఛాస్త్రి.

కొల్లాపురము.
శ్రీముఖసం॥ శ్రావణ బ 3 (8-8-33)

...నందనసహస్రంబులిచ్చి శిష్యపరమాణువు లిఖించుచున్నది... ఇంకను మీ దేహారోగ్యము పూర్తిగ లేదని యారోగ్యభాస్కరపద్యములే సాక్ష్యమిచ్చుచున్నవి. పద్యములు హృద్యములుగ నున్నను దద్భావములుచూడ గుండె నీరైనది... ఆరోగ్యభాస్కరపద్యములు మఱికొన్ని పంపుదురని ప్రార్థన... రాజసుబ్బారాయుఁడు.

జానపాడు

శ్రీముఖ సం॥ శ్రావణ బ॥౧ (16-8-1933)

నమస్కారములు... మీశరీర మింకను పూర్ణారోగ్యము చెందనందుకు వగచుచున్నాను... మీశరీరారోగ్యముగురించి యెల్లపుడు భగవంతుని ప్రార్థించుచు జవాబుకెదురుచూచుచున్నాను.

జానపాటి లక్ష్మీనారాయణ.

జానపాడు

శ్రీముఖ సం॥ శ్రావణ బ॥౩ (18-8-33)

నమస్కారములు... మీయింటిఖర్చులవగైరాలకు మీ రేమాత్రము విచారపడవద్దు. మీ రింటికిఁజేరువఱకు నెంతఖర్చైనను నా మెగా రడిగినవెంటనే యిచ్చుచుండఁగలను. ఇదివఱకుఁగూడ నా ప్రకారమే యిచ్చుచుంటిని. మీశరీరవ్యాధి పూర్తిగా నెమ్మదించువఱకు నక్కడనే యుండఁగోరెద... మీస్థితినిగురించి మీయింటిలోఁబడు విచారము వ్రాయశక్యముకాదు. మీశరీరారోగ్యముకలుగుటకు మీయుత్తరమునకు నెదురుచూచుచు భగవంతుని ప్రార్థించుచున్నది. ఈమధ్య మీజవాబు ఆలస్యమైనందున మీకు, టెల్లిగ్రామీయవలెనని తహతహపడినది. ప్రసాదరావుగారు మీయందుఁజూపిన యాదరణకు మేమందఱము సంతోషించుచుంటిమి ... మీయింటి యోగక్షేమము ప్రతిదినము విచారించుచుంటిని.

జానపాటి పురుషోత్తము.

జానపాడు

శ్రీముఖ సం॥ శ్రావణ బ॥౬ (21-8-33)

బ్ర॥ ... పట్టాభిరామశాస్త్రి మామగారి సముఖమునకు ... నమస్కారములు ... డాక్టరుగారు మీకు స్వజనులే కనుక మీ రేమాత్రము [illegible]పడవలసిన పనిలేదు. ఇప్పట్టున మీరు వ్రాసినప్రకారము 'మిత్ర మాపత్సు జానీయా' త్తను వాక్యము డాక్టరుగారియందే కనుపించుచున్నది. మీయింటి కేగి యక్కడనే కూర్చుండి యీయుత్తరము వ్రాయుచున్నాను ... మీరు నాకు వ్రాసినలేఖలోని సంగతులన్నియు అ॥ కమలమ్మకు వినిపించినాను ... కంటివెంట నీరువిడిచినది ... పిల్లలుఁ దాను మీముఖప్రదర్శనమునకు సదా నిరీక్షించుచున్నామని నొక్కి వ్రాయుమన్నది ... పురుషోత్తము ... మీకష్టములకు మిక్కిలి విచారపడినాఁడు ... మీరు వ్రాసినపద్యములు సులభశైలిని బాగుగానే యున్నవి ... ఆనందించితిని ... మీయింటిసంగతులు తప్పక యప్పుడప్పుడు కనుగొనుచుండెదను. మీ రధైర్యపడవద్దు. పిల్లలుఁ దల్లి క్షేమముగానున్నారు ... మీభార్య ... మీవిషయమై చింతిల్లుచున్నను వ్యక్తిగలదిగనుకఁ బైకిఁ గనఁబఱుపకుండ ధైర్యముతోనే యున్నది. మీరును బెంగపెట్టుకొనవద్దు ...

జానపాటి విశ్వనాథము.

... శ్రీరస్తు. ఆరోగ్యమస్తు. దీర్ఘాయుష్యమస్తు ... మీకు సంపూర్ణారోగ్యమింకను లభించనందుకు విచారముగానున్నది ... ఆరోగ్యము తప్పక కలుగును.

బెజవాడ

గ్రహింపవలెను:

శ్రీముఖ సం॥ భాద్రపద శు ౬ (26-8-33)

మల్లాది రామకృష్ణ విద్వచ్ఛయన

చంద్రికాముద్రాశాల, గుంటూరు
శ్రీముఖ సం॥ భాద్రపద బ ౨ (6-9-1933)

...మీ రారోగ్యభాస్కరములోని పద్యముల నుల్లేఖించుచువ్రాసిన ... కార్డు చేరి సంగతులు విశదమైనవి. ఇంతకాలము మీరిట్లు జాడ్యగ్రస్తులగుట ప్రవాసముండుట విత్తవసతిలేక చిక్కుపడుట పత్రిక నిలిచిపోవుట ఋణబాధ కలుగుట మున్నగు మీ ప్రకృతస్థితి పర్యాలోచింపఁగా 'నీచైర్గచ్ఛ త్యుపరిచదశా చక్రనేమిక్రమేణ' యను కాళిదాసోక్తి జ్ఞప్తికిఁ దగులుచున్నది. గ్రహానుకూల్య మెప్పుడేర్పడునో యప్పుడు సమస్తము నప్రయత్నముగఁ జక్కఁబడఁగలదుగాన మీబోంటి విజ్ఞులు 'భవితవ్యం భవత్యేవ' యను నిశ్చయమున నిట్టియిక్కట్టుల సహించి తదర్థమై నిరీక్షింతురే కాని యెప్పట్లనను నైరాశ్యము నొందరు. పత్రికాపునఃప్రకటనసందర్భమున మీరు సంపూర్ణారోగ్యము చూచుకొననిది యారంభించిన మీ కింకను నాయాసముకలుగునేమోయని నాభయము. పత్రికలఁ బడసియుఁ దమంతఁదాము చందాపంపునలవాటులేని చందాదారులవలనఁ బ్రతిఫలమువడయుటలో నింకను బ్రయాసముగలుగునేమోయని భయమగుచున్నది. ఎట్లయినను మీయుత్సాహము పట్టుదల ప్రశంసనీయములు. బ్ర. శంకరముగారును మీయుత్తరము చూచి యనుతపించిరి. వారును నార్థికముగ మిక్కిలి చిక్కులలోనున్నారు...లోఁగడబాకీ తీర్మానముకాకయే మరల ముద్రించి యిచ్చుటెట్లాయని వెనుకాడుచున్నారు. అయినను మీరు క్రొత్తసంచిక ముద్రించి యిచ్చినతోడనే పైక మందఁజేయుదురేని మ్యాటరుపంపునట్లు వ్రాయుఁడనిరి. కాన మ్యాటరు సిద్ధముగ నున్నచోఁ బంపుఁడు... అమరేశ్వరుఁడు.

కొల్లాపురము
శ్రీముఖసం॥ భాద్రపద బ౧౧ (15-9-33)

...మీలేఖ చేరినది. అందలి విషయంబు లన్నియు విషాదకరంబులగుటచే నామనం బెంతయుఁ బరితపించినది. నాయర్ధాంగలక్ష్మియును దుఃఖించినది...ప్రసాదరావుగారు సర్వవిధముల మిమ్ముఁ గనిపెట్టుట ప్రశంసాపాత్రము...ప్రసాదరాయనివంటి యుత్తముఁడు...దొరకఁడని నానమ్మిక. అందుచేతనే రావుగారికి

తే॥ కపట మెఱుఁగని నీవంటి ఘనసఖుండు
ఒక్కఁ డున్నను జాలఁడొక్కొ జగాన?
కష్టకాలములందు నక్కఱకురాని
బంధుజన మెంతయున్న నిష్ఫలముగాదె.

అని యొకలేఖగూడ వ్రాసితి...వ్రాయఁబూనిన గ్రంథమగును...ఒక్కమాటలో నాయాశయము వెల్లడించి ముగించెదను. లోకములో మిత్రప్రశంసఁ బ్రసాదరావుగారిపేరు సర్వజనులును వాడుకొందురుగాక. వారి యశస్సౌరభ మాంధ్రదేశోద్యానవనవాటికల వ్యాపించుఁగాక. వారికిఁ జిరాయురారోగ్యసంపత్తి ప్రసాదించి భగవానుఁడు సంరక్షించుఁగాత. రామసుబ్బారాయుఁడు.

సూర్యభగవానుఁడా! భాస్కరాయని వేయివిధముల నిన్ను స్తుతించుచుండె మాగురున కారోగ్యము కలుగఁజేయకుండుట నీకు న్యాయముగాదు. ఈకవితాజపము చాలదా? లోకోపకారమునకై పాటుపడు మహనీయుఁడు. సనాతనధర్మతత్పరుఁడు. ఉభయభాషాప్రవీణుఁడు. దురాశఁబూని భోగభాగ్యముల కాశించెనా? ఆరోగ్యపదార్థమొకటే కోరుచున్నాఁడు. అది నీకరుణాకటాక్షములచే లభ్యమగును. నీవే శరణమని నిన్నే నిత్యముఁ గొల్చుచు నారోగ్యభాస్కరము వ్రాయుచున్నాఁడు. ఆరోగ్యభాస్కరసారము.

ఉ॥ కోడలు మూఁక నాదనుచు గోరుటలేదు. బజారులందు జల్
ప్రోడనటంచుఁ బర్వులిడఁ బోయి చరించెడు వాంఛ లేదు. రో
చేడలఁగూడి యాడుటకుఁ జిత్తమునందుఁ దలంపులేదు. నా
ఈడున కర్హమైన బల మిచ్చినఁ జాలును నాకు భాస్కరా!

అను నొక్క పద్యపద్యమునం దిమిడియుండెను. మిత్రుఁడగు ప్రసాదరావుగారి కైనను మాటదక్కించవాయని శాస్త్రిగారు

చ॥ వెలగలమందు లూరకయు వేళ కొసంగుచు కాక స్వీయమహా
నిలయమునందె నిల్పుకొని నేఁటికి మూసయుగంబునుండి ని
ర్మలుఁడు ప్రసాదరావు తన మంచిని వెల్లడిచేయుచుండె. ఆ
వలఁతి సదుద్యమంబు ఫలవంతముఁ జేయఁగదయ్య భాస్కరా!

అని ప్రార్థించుచుండిరి.

శ్లో॥ పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే
తచ్ఛాంతి రౌషధై ర్దానై ర్జపహోమసురార్చనైః

అని సురార్చనమే కడపటి సాధనముగాఁ బ్రాక్కులును వాడియున్నారు. కార్యమును సాధించియున్నారు. దైవతారాధన వ్యర్థముగాదు.

—♦ ఆరోగ్యరాఘవము ♦—

పరమేశ్వరా!

కవికులకోటికి దుర్భర దుస్సహ దారిద్ర్యమొకండు వరముగ నిచ్చితివి. పోనీ. సాహిత్యలక్ష్మీసంపన్నులమని దారిద్ర్యబాధ సరకుగొనక యెట్లో జీవితమును ధర్మనిష్ఠితబుద్ధిచే నెట్టుచుండ సారస్వతసేవయును జేయుటకు వీలులేని రోగమును శరీరమున కెక్కించితివా? నాగురుని బాధించుట పాడిగాదు. కుయోమొఱ్ఱో యనుచున్నను వినవా? సీతాపతీ! వీరు నా పరమగురువులు. నా కవితాసంఘము నుద్ధరింప బద్ధకంకణులు. వీరి కవితానైపుణ్యము కొనియాడఁదగినది.

సీ॥ స్కాందస్థ నాగరఖండ మంతయును దె
నిగించి పూర్తిగఁ బ్రకటించినాఁడ.

అని వీరు వ్రాసిన పద్యపాదమునుబట్టి వీరి యుభయభాషాప్రావీణ్య మెట్టిదో తెలియందగు. అభినవసరస్వతీ పత్రికాధిపతులై యిరువదియైదు సం॥ లనుంచి నిర్వ

ఘ్నముగాఁ బత్రికసాగించుచుఁ గ్లిష్టసమయములలో శాస్త్రిగారెట్టి శ్రద్ధవహిం చిరో యట్టిది సామాన్యులకు శక్యముగునో కాదో రఘురామా! నీవుఁ దెలియుదా?

సీ॥ లంకణంబులు చేసి లలిఁ బాసినప్పుడైన
వెల్లడింపక దీని విడువలేదు.
ఏడేండ్లసుతుఁ డీల్గి యేడుచునప్పుడైన
ప్రచురింప కిద్దానిఁ బాయలేదు.
సంతానవృష్టికై చింతించునప్పుడైన
ఊళ్ళ కియ్యది పంపకుండలేదు
ప్రథమకళత్రంబు పడిపోయినప్పుడైన
వెలయింప కిద్దాని నిలువలేదు.
వ్యాజ్యములు వచ్చి పైఁబడినప్పుడైన
మాసమాసంబుఁ బ్రకటింప మానలేదు.
సంధ్యతోపాటు దీనిని సంత్యజింప
కీడ్చుకొనివచ్చుచున్నాఁడ నింతవఱకు

అను వీరి పద్యమును జూడు. అట్టిప్రతిజ్ఞను బట్టి పత్రికను నడిపించు పట్టాభిరామునకా యిట్టిదుర్గతి? పట్టాభిరామా! నీనామమును ధరించినవాని నిట్లు కష్టపెట్టుచువా? వారి ప్రవర్తన మెట్లుండునో వారు రచించిన

సీ॥ కవితయు విద్వత్త గలదు నాకడఁగాని
చెలఁగి యేగడబిడఁ జేయఁజాల.
శుద్ధవైదికవృత్తిఁ జూపట్టుదునుగాని
వేషభాషలు వెక్కు వేయఁజాల.
ఉన్నంతకార్యంబె విన్నవింతునుగాని
కలవి లేనివి యేవో పలుకఁజాల.
గ్రక్కున నోరుల డగ్గఱఁ దలంతునుగాని
నిర్భీతి నటఁ జేరి నిలువఁజాల.
ప్రకృతకాలపరిస్థితుల్ బాగుగా నె
ఱుంగనట్టి యమాయికపుంగవుఁడను.... ...

అను పద్యము సాక్ష్యమిచ్చును. భద్రాద్రిరామా! ఇట్టినాగురువర్యుఁ గష్టపెట్టుట ధర్మమగునా? వారి యనారోగ్యమునకై తపింపనివారెవ్వరు? వారి నెఱిఁగిన ప్రతిమానవుండును దుదకు శత్రువులుగాచో నున్నను వారుగూడ విచారింపకమాన రని నా నమ్మక. రామా! ఇంతమంది వారి యారోగ్యమునకయి ప్రార్థించుచుండ నిందఱిని జిన్నపుచ్చుట ధర్మము కాదు. వారిపిల్లలు పిల్లలు. ఇతరసాహాయ్య మేమి

యును లేదు. అయ్యో! ఒక్కొక్క పద్యము వారి యారోగ్యభాస్కరమందుఁ దిల
కించిన గుండె నీరగుచున్నది. కడుపు బ్రద్దలగుచున్నది. బాష్పధారలు ప్రవహించు
చున్నవి. చూడు.

శా॥ కాలుం జేయియు నాడునంతవఱకే కల్యాణిఁ బోషింతునం
చాలోచింపక పత్రికావిషయమం దన్నాఁడ మున్నేను. నా
కేలే యాడెడిఁగాని కాలి కకటా! కీడ్పాటు వాటిల్లె. ఇం
కేలా పత్రికనడ్పుదున్? ప్రతిన యింకెట్లేలుదున్ భాస్కరా.

శా॥ కాలున్ నీవు కుదుర్పకున్న నిఁక నేఁ గావించు కార్యంబెలే
దీలోకంబున. పత్రికన్ మఱియు నాయిల్లాలినిం బిల్లలన్
పాలింపంగ నశక్తుఁడన్ సరికదా! నాకడ్ప నేఁబూటుప్పకోఁ
జాలన్. జోలియుదారికేని వలదే సంచార మో భాస్కరా.

శా॥ కించిద్దూరపుటూళ్ళలో వలి సుహృద్గేహంబులిం కంతకున్
కించిద్దూరపు గ్రామబాహ్యములె పో కృచ్ఛ్రంబుగానుండ నా
సంచారంబెటు దూరదూరములకున్ సౌఖ్యంబుగా సాగు? ఈ
కొంచెంపున్ స్థితికన్ననున్ మృతియె మేల్ కొంచెంబిఁకన్ భాస్కరా.

ఈరీతిని ప్రతిజ్ఞచేసి జీవితముకన్న ధర్మభాషాసేవయే ముఖ్యమని పాటుపడుచుండ నట్టిమహాకవివాక్కునుండి యిట్టి దీనమగుమాటలను వెడలఁజేయఁదగునా? దాశరథీ! ఈసమయమున నీసహాయములేకున్నఁ బరసహాయమెంతయున్నను నిష్ప్రయోజనమే. నీవు నాయిలువేల్పవైనకతాన నిన్ను నమ్మి నాగురున కారోగ్యమిమ్మని యారోగ్యరాఘవమను నీచిన్నికృతిని లిఖియించితిని. నాగురుఁడు వ్రాయుచున్న గ్రంథమునకన్న నిది ఘనమాయని శంకింపకుము. ఆగురునిమార్గమునే త్రొక్కఁదలఁచితి. గురునియందుఁగల భక్తితాత్పర్యములే నన్నిట్లు ప్రేరేపించినవి. గురున కారోగ్యమిమ్మనికోరుట తప్పా? శిష్యధర్మము నెఱవేర్చుకొనుటతప్పా? నేనెట్టిసాయముఁజేయలేకున్నను నాభక్తివెల్లడించు పద్యములను గానుకగాఁ బంపుకొన్నాఁడను.

చ॥ జలజలరాలె బాష్పకణజాలము లేఖను జూచినంతఁ గ
న్గొలఁకులనుండి. దుఃఖమునకున్ గుఱియయ్యె భవచ్చరిత్రయం
చలవిలపించినాఁడ మనమందున. సత్కవులైన మీరు మీ
కలమును బూని దైన్యమును గ్రుక్కుచు వ్రాయుటచోద్యమయ్యెడిన్.

ఉ॥ దైవము దాఁటరాద నెడు తత్త్వమెఱింగిన జ్ఞానులౌటచే
ఈవిధి దుఃఖభారమున నెంతయు మీపరిశుద్ధభావమున్
పావనమైనచిత్తమును బాడొనరింపఁగ నేల? కష్టముల్
జీవితముండుదాఁక నివసించునె? సౌఖ్యము గల్గకుండునే?

ఉ॥ కావున ధైర్యమూనుఁడు, సుఖంబు బలంబు లభించు మీకు. ఇం
కేవిధమైన కష్టములు నెన్నఁడుఁ గన్పడఁబోవు. సౌఖ్యమే
జీవితమందుఁ గన్పడు. ప్రసిద్ధికినెక్కిన పత్రికావిభుల్
కేవల మాపరాత్పరుని లీలలఁ జక్కఁబడున్ గుణోత్తమా!

ఉ॥ దేనికినైన నేమి పరదేవత సత్కృప చిక్కినంతటన్
గాని కృతార్థతం బడయఁగా ననుకూలముగాదు. మీరిటుల్
మానసమం దధైర్యమును మాటికిమాటికిఁ దాల్పనేల? ప్ర
జ్ఞానిధులైన మీ కిల నసాధ్యములెయ్యవి చెప్పుమో గుణా!

శా॥ మీకన్నం గడుఁ జిన్నవాఁడనగుటన్ మీకిట్లు బోధింపఁగా
నాకుం జెల్లునె? బుద్ధిపాటవమునైనం గాంచఁగానైతి. మీ
కేకార్యంబునకైన సాయపడఁగా నీనాకు శక్యంబొకో?
శ్రీకాంతుండె సమర్థుఁ డన్నిగతులం జింతించి రక్షింపఁగన్

రామచంద్రా! నీకాళ్ళంబడి ప్రార్థించుచున్నాఁడ. నాప్రార్థన ఫలవంతమగు
నట్లుచేయుము. నాగురునికి సంపూర్ణాయురారోగ్యశ్రీలను బ్రసాదింపుము.

శా॥ శ్రీరమ్యంబుగఁ బత్రికావిషయముల్ చేకూర్చి పోషింపవే.
ప్రారంభించినదాది విఘ్న మెపుడున్ వాటిల్లఁగానీక క్షే
మారోగ్యం బది యున్నఁజాలుననుచుం బ్రార్థించుచున్నార. లా
ప్రారంభమ్మును సాఁగఁజేయు మిలలోఁ బట్టాభిరామప్రభూ !

...మొదట రు 5 లు పంపితిని....తక్కిన రు 5 లు పంపితిని.... నేను విశేషించి సాయముచేయఁజాలనందులకును నింతస్వల్పము రెండుసారులు పంపినందులకును సిగ్గుపడుచున్నాను. నాకెన్నిచిక్కులున్నను బరమేశ్వరుఁ డిట్టిసందర్భములలోఁ గొంచెమో గొప్పయో మిత్రధర్మము నెఱవేర్చుకొనుభాగ్య మిచ్చినఁ జాలునని ప్రార్థించుచున్నాఁడను...

రామసుబ్బారాయుఁడు బి. యే.

కడియము. తూ॥ గో॥ డి॥

18-9-38 శ్రీముఖసం॥ భాద్రపద బ ౧౪

...మీ భాస్కరమకుటపుఁ బద్యములు త్రిలింగలోఁ జదివి యానందించినాను. ...ప్రసాదరావుగారి యభిప్రాయము ననుసరించియే ప్రవర్తింపుఁడు ... జాతకవిషయమును బరిశీలించికొనుఁడు. భాస్కరారాధన మానకుఁడు...

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, శతావధాని.

కొల్లాపురము

శ్రీముఖ సం॥ ఆశ్వయుజ బ ౧౩ (17-10-38.)

...ఆరోగ్యభాస్కరము ప్రచురించుచుంటిరి. కనుక నానిమిత్తమై 50 ప్రతులెక్కువగా నుంచవలెను. అందుకగు పేపరు బైండింగుచార్జీలు నాపైనఁగట్టవచ్చును.

విధేయుఁడు, రామసుబ్బారాయుఁడు బి. యే.

చేటపఱ్ఱు. ఏలూరుతాలూకా - ప|| గో|| డి||
శ్రీముఖ సం|| కార్తిక శు౨- 21-10-1933.

కం|| పట్టాభిరామశాస్త్రీ! పెట్టకు తడి కంట. తనదు వేయికరములన్
పెట్టనికోటగ నిడి నీ కెట్టివిపత్తులను జేరనీ కినుఁ డోముల్.

తే|| కలి సనాతనధర్మరక్షణముకొఱకు
పాటుపడునట్టి భూసురవరుఁడవౌట
తా సనాతనుఁడౌటను దరణి నీకు
మిత్రిముఖరూపముల నిఁక మే లొసఁగఁడె?

తే|| సామయుండైన పట్టాభిరామశాస్త్రి
కవి తపశ్శాలి సుగుణుండు ఘనయశుండు.
నీప్రసాదాన కర్హుఁడు. నేఁ డతనికి
ఆయురారోగ్యముల నిడు మంబ! దుర్గ!

గుండు శేషయ్య.

— తమరుపంపిన కవరు చేరినది. తమకుఁ దిరిగి యారోగ్యము పూర్తిగాఁ జెడుట యాపరేషన్ జరుగుట మొదలగు విషయములు చూచి మిక్కిలి దుఃఖించితిని.

ఆరోగ్యభాస్కరప్రభావము.

ఉ|| వచ్చినలేఖఁజూచి గురువర్యునకున్ సుఖమబ్బెనంచు లో
హెచ్చుగ సంతసంబును వహించితి నెమ్మనమందు. భాస్కరున్
నిచ్చలు భక్తిభావములు నిండ భజించినదానికిన్ ఫలం
బచ్చుపడంగ నయ్యె. పరమాత్ముని సేవలు వ్యర్థమౌనొకో.

ఉ|| పట్టినపట్టువీడ కల భాస్కరునిన్ భజియించినందు కి
పుట్టిన సౌఖ్యమబ్బె. కనుపట్టె శుభంబులు. దేహదార్ఢ్యమున్
నెట్టనఁ గల్గె. ఔషధము నేర్పుగ నిచ్చెఁ బ్రసాదరావు. ఇం
కిట్టివి భాగ్యసంపదలు సేర్పడు మీకుఁ జిరాయురున్నతిన్.

మ॥ కనవయ్యెంగద మీ మనోదృఢిమయున్. కన్పట్టె వాక్సిద్ధియున్.
కనఁగానయ్యె భవత్ప్రభావబలమున్ సౌఖ్యప్రదుండైన సూ
ర్యుని నిండారుమనంబునం గొలువ నారోగ్యంబు చేకూరె. గా
వున నీమార్గముఁ బట్టువారి కిలలోఁ బొల్పారు సౌఖ్యోన్నతుల్.

రామసుబ్బారాయుఁడు.

ఇవి ముఖ్యమైనమిత్రలేఖలు. వీనితోడనే పీఠిక సమాప్తి.

విజ్ఞాపనము.

ఈయారోగ్యభాస్కరమున నశ్లీల (అర్థవిషయకగ్రామ్య)దోష మున్నదని నే నెఱుంగుదును. కాని యనేకౌషధములు సేవించియు నారోగ్యము పడయఁజాలక తుదకు మొదలిడిన స్తుతియగుట నుద్రేకముతో నున్న బాధయంతయు విన్నవించుకొనఁబడినది. ఒరులు విన్న నపహాసింతురని యున్నవిధముఁ జెప్పకొనక యూరకున్న వైద్యునకుఁ దెలియు టెట్లు? మఱియు చికిత్సఁ జేయు టెట్లు? ఏవైద్యులును గుదుర్పలేని పదబాధను బదపడి భాస్కరుఁడే ప్రశమింపఁజేసెఁ గావున నాపాలిటి కాయనయే వైద్యరాజు. అట్టివాని కఖలమును దాఁచక మొఱపెట్టుకొంటిని. తథ్య మెఱిఁగించుపట్ల ధర్మశాస్త్రములును నిఘంటువులుం జూతె నేను నీపథముఁ ద్రొక్కితి. సత్కవులు క్షమింతురుగాక.

విధేయుఁడు, జానపాటి పట్టాభిరామశాస్త్రి.

గ్రంథకర్త,
జానపాటి పట్టాభిరామశాస్త్రి,
అష్టావధాని,
జానపాడు, పల్నాడు తాలూకా.

శ్రీ సూర్యనారాయణపరబ్రహ్మణేనమః.

ఆరోగ్యభాస్కరము

ఉ॥ శ్రీపతి నీదు మండలము చేరి వసింపఁ ద్రియాతనుండవై
రేపులు మాపులున్ ద్విజులు ప్రీతి నొసంగు జలాంజలుల్ కరం
బోపికతోడఁ గొంచు మఱి యూరకయుండక వారి బాధలన్
పాపుచునుండు నీదు పదపద్మములన్ శిరమంతు భాస్కరా! ౧

ఉ॥ ఈక్షితి విష్ణువంచు మఱి యీశ్వరుఁడంచు నిఁకేమొయంచు సం
రక్షణగోరి పెక్కురును రాళులు రప్పలు గొల్చుచుంద్రు. ప్ర
త్యక్షముగా విభాసిలెడి దైవమ వన్నను నీవకాక యీ
రూక్షశిలాదు లెట్లగు ? గురుత్వ మిఁకెందుల కందు భాస్కరా! ౨

ఉ॥ లక్షలయోజనంబుల జ్వలత్ప్రళయానలుఁబోలి వెల్గు చే
కాక్షరథంబుమీఁద ననిలాశువునం జను నుష్ణరశ్మి నిన్
చక్షువునెత్తి చూచుటక శక్యము కాదని కాని యెన్నఁ బ్ర
త్యక్షపుదైవమున్ విషయమందున సంశయమున్నె భాస్కరా ! 3

ఉ॥ ఈక్షణఁజేయఁ ద్వన్మహిమ మింకను నెంతయొ యుండియుండె. ప్ర
త్యక్షత యొండెకాదు. నియతంబుగ నీ యుదయంబ కానిచో
అక్షయకాళరాత్రియగు నంతయు ధ్వాంతము పర్వెడిన్. జగ
చ్చక్షువు వహస్కరుండవు త్విషాంపతి వారయ నీవు భాస్కరా ! ౪

ఉ॥ ఏలబహూక్తు. లాత్మ యొకఁడేయయియుండిన లోకమంతకున్
చాలిన మేలు చేయుటకుఁ జాలనటంచని ద్వాదశాత్మవై
క్రాలుచునుంటి. వందునన కాదె సురోత్తమ లోకబాంధవా
ఖ్యాలలితుండవై యశముగాంచితి. పెంచితి వింక భాస్కరా ! ౫

చం॥ జగముసకంతకున్ జగము సర్వమునుం గనుపింపఁ జేయఁగన్
తగినప్రదీపమై సతముఁ దజ్జగతీప్రజ సల్పుకర్మముల్
గగనచరుండవై సరిగఁ గన్గొనుచుండుటఁ గర్మసాక్షియం
చొగి నుతింపఁగాఁబడుచునుండవె యింకను నీవు భాస్కరా! ౬

చం॥ అదితికిఁ గశ్యపర్షికిని నాత్మజుఁడై జనియించి ఛాయయన్
మదవతిఁ బెండ్లియాడి యమునన్ యము నాబిడయందుఁ గాంచియా
నది భువి శుద్ధిఁజేయఁగను నందను బాపుల శిక్షఁజేయఁగన్
సదయతఁ బంపియున్న నిను సంస్తుతిసేయఁ దరంబె భాస్కరా! ౮

చం॥ జనులఁ బునీతులం జలుపఁజాలు సరిత్తున కన్న లోకపా
వను నినుఁ జూచుకొంచు ననివార్యతమై నపవిత్రపుం బనుల్
పొనరుచుచుండఁగావలసె. పూర్వికు లిందుక యట్టిచోఁ ద్వదా
ద్యనఘపవిత్రదర్శన మనాచరణీయ మటండ్రు భాస్కరా! ౯

ఉ॥ యత్నము లేక కట్టెదుట నగ్నిభవజ్జలముఖ్య పావన
ప్రత్నపదార్థము ల్పడు. అపావన మూత్రవిసర్జనాదులన్
యత్నపురస్సరంబుగన యాదెసఁ గన్గొనకుండ నుండనౌ.
నూత్నులెటుండినన్ బుధజను ల్పొనరించెద రట్ల భాస్కరా!

ఉ॥ ఎవ్వ రెటు ల్పొనర్చినను నేరికిఁగావలె నాప్రసక్తి? నా
నెవ్వగ నాకుఁజాలు. నిను నేను బ్రమత్తత నప్పుడప్పు డా
దవ్వులఁ జూతు నప్పనుల. తాదృగఘక్రియ లింకఁజేతు. నీ
వవ్వి మదిన్ స్మరింపక క్షమింపవలెం గృపతోడ భాస్కరా! ౧౦

ఉ॥ తాదృగమేధ్యపుం గ్రియలఁ ద్వన్ముఖ మేధ్యులఁ జూడకుండనే
ఏదొ విధిం బొనర్చినను నింక నమేధ్యత మేంద్రియాళికిన్
త్వాదృగయాభిముఖ్య మది తప్పనె తప్ప. దవార్యమాటఁ ద
త్తాదృశకార్య మెన్నడును దప్పనఁబోలదు కాదె భాస్కరా! ౧౧

చం॥ ఎవరెదియాచరించినను నీవు కనుంగొనకుండ నుండమిన్
భువిని జనించుటాదిగను బుద్ధివిహీనత నేను జేసియు
న్న వృజినము ల్తలంచుకొనినన్ భయమయ్యెడి. నీకు నాస్థితిన్
వివరముగా నిఁ కెవ్విధము విన్నపముం బొనరింతు భాస్కరా!

చం॥ శతమొ సహస్రమో మఱి యసంఖ్యము లేనో యొనర్చియుందు ద
ష్కృతములు నేను. బుద్ధి యటు లీడ్చుటఁజేసి కృతంబు లవ్వి. త
ద్గతమును గూర్చి చింతిలినఁ గార్యము లేదు. త్వదంఘ్రియుగ్మమే
గతి యిఁక. అస్మదుద్ధరణకార్యభరంబది నీద భాస్కరా! ౧౩

ఉ॥ గ్రాసముఁగూర్చి నీ కభిముఖంబుగ నిల్చి మహాగ్రహంబుమై
భాసయొనర్చితిన్. సతులపట్లను నట్ల పొనర్చియుంటి. ఈ
చేసినబాస తప్పితిని. చిత్తము నాఁగఁగ లేకపోయితిన్.
దాసరితప్పు లన్నియును దండముతో సరిపెట్టు భాస్కరా! ౧౪

ఉ॥ ఇట్టివి పెక్కులున్నయవి. ఏనును నీవును దప్పు నన్యలీ
గుట్టు నెఱుంగ. కేటికిఁగ గూఢపుఁ జెయ్యుల బైటఁబెట్టుకొం.
పెట్టిరు కూడఁ జెప్పికొన రీ నవగోప్యము. లిట్టికట్టులన్
దట్టులు చేసియుండరె ఘనంబుగఁ బూర్వమునందు భాస్కరా!

ఉ॥ త్వత్తనుజాతయా యమున తాఁజని గంగను గూడుచోటనే
బత్తి మునింగివచ్చితిని. పాపముఁబాపరె యాపె యాపె? ఈ
సత్తులు లేవె వారికి? ప్రసన్నముఖాబ్జలు కాకయున్నచో
ఇత్తటినేని నీవు వచియించి యటు లొనరింపు భాస్కరా! ౧౬

చం॥ యమునయు గంగ రెండు నొకటైనెడ స్నాతుల పాతకంబు పూ
ర్వమువలె నున్నఁ బ్రేఁబలుకు వమ్మయిపోయెసి.అవ్వ యాత్మదే
హామయిన నీవు వానిని యథార్థముఁజేయుభరంబు పూనకే
క్రియమునవో వసించు టది కార్యముగామి స్మరింపు భాస్కరా!

ఉ॥ ధాత్రి సమస్తబుద్ధులకుఁ దప్పక ప్రేరకుఁ డీవయౌచు గా
యత్రి వచించుచున్నయది. అందున మామకబుద్ధి యిట్టిహో
ముత్రివిగర్హ్యపుం బనులు పూనఁగఁ బ్రేరణసేయుచుంట నీ
మిత్రితయంద లోపమును మిక్కిలి బాటెఱుఁగాదె భాస్కరా!

ఉ॥ సంధ్యల నర్ఘ్యము ల్విడిచి సంస్తుతిఁజేయుచునుంటి నిన్ను. మో
హాంధ్యముమై నొనర్చుకొల యెప్పటి దప్పడ యీఁగకుండినన్
వంధ్యత వాటిలున్ శ్రుతికి. వాస్తవ. మింకను నేను దుర్గతిన్
బంధ్యుఁడనౌచు నుండెదనొ పాత్రుఁడనౌదునొ చెప్పు భాస్కరా!

ఉ॥ మత్కృతకల్మషంబు లతిమాత్రములై మఱి దేనఁగూడ నీ
మత్కృశభావముం బొరయఁజాలమి దుర్గతి తప్పకుండినన్
త్వత్కృప తప్పఁజేయునది. త్వత్సుతుఁడేకద నారకంబునన్
మత్కుణమట్లు పాపులను మాడ్చుచునుండెడివాఁడు భాస్కరా!

ఉ॥ ఆరయ ధర్మరాజు భవదాత్మజుఁ డస్మనుదంతమంత వే
శ్వేఱుగ నచ్చుఁ జెప్పి సరవిన్ క్షమియింపఁగఁ జేయుమయ్య. ఈ
నారకభీతి న న్విడిచినన్ మతియొక్కటి విన్నవించుకో
పేరెము లెత్తుచున్నయది పేశల మామక వాక్కు భాస్కరా! ౨౧

ఉ॥ ఏఁబదితొమ్మిదబ్దముల యీ డిపు డెన్నఁగ నాకిఁ కెన్ని యేం
డ్లే బ్రతుకంగఁ గల్గినది యింత యెఱుంగ. చిరాయువీయఁగన్
తాఁ బబు వంబుజాసనుఁడు. తద్విధి మన్నినయంత కాల మో
హో! బలహీనతన్ నవయకుండుటె కావలె నాకు భాస్కరా!

ఉ॥ భాగ్యము భోగ్యమున్ మిగుల భాసిలవంచను చింత లేదు. నన్
యోగ్యుఁడటంచుఁ గొంద అనుచుండిరి. అంతియుచాలుఁ గానిహా!
మృగ్యముసు మ్మనామయము. మేను రుజాభరితమ్ము. కాన నా
రోగ్యమొసంగుదాతవని రూఢిగ నిన్ భజియింతు భాస్కరా!

ఉ॥ ఒక్క భవత్కళేబరము యుద్ధురరోగయుతంబు గా. దిలన్
పెక్కురునున్నవారు పెదపెద్ద తెగుళ్ళక యగ్గమె యటం
చక్కట! తోసిపుచ్చకయ. అత్యధికంబగు భక్తిఁ జేయు నా
మ్రొక్కులనన్నిటిం గరుణ ముందు గ్రహింపఁగదయ్య భాస్కరా!

ఉ॥ మ్రొక్కులకేమి? పెక్కురను మున్ గృతపాతకులయ్యు నిట్టులే
మ్రొక్కుచునుంద్రి. నే నెవరి మ్రొక్కులటంచు గ్రహింతు? వరి యే
అక్కఱలంచుఁ దీర్తునని యందువొ యేమొ. సురోత్తముండటం
చెక్కుడుభక్తి నిన్ను యజియించుచునుండు జనంబు భాస్కరా!

ఉ॥ రుగ్యుతుఁ డెంచనా నిను. మరుత్సఖునిం ద్రవిణార్థి. ఇద్ధ వై
రాగ్యసమేతులైన ఋషిరాజుల నిర్ణయ. మట్లుగాన నీ
యోగ్యత నీకయున్నదని యొయ్యనఁ బెక్కురు మ్రొక్కుచుండి రా
రోగ్యముఁగూర్చి. నేను నటు మ్రొక్కుచునుంటిని భక్తి భాస్కరా!

చం॥ ఎనిమిదొ తొమ్మిదో సమల యీడున నుండఁగ మూత్రకృచ్ఛ్రమున్
పెనుగద మొక్క దేరుపడి పెద్దయుఁబొద్దును బాధపెట్టి పో
యినయది ముప్పదెన్మిదవయేట. తదర్థముగా నె నే నినున్
ప్రణుతియొనర్పకుండినను ద్వత్కృపయే కత ముందు భాస్కరా!

చం॥ పదిపదునాలుగబ్దముల ప్రాయమునన్ ముకునుండి నిత్యమున్
బెదరున రక్తధారలు స్రవింపఁగఁజొచ్చె భయంకరంబుగా.
ఇదియును క్షోభపెట్టి కర మిప్పటి కిర్వదియేండ్లనుండి యె
య్యదియెదొ పీల్వఁ దగ్గినది. అద్దియు నీదయచేత భాస్కరా! ౨౮

ఉ॥ ఆమము వృద్ధిఁబొందె నొగి నయ్యలప్రాయమునందు. అంత న
య్యామము గొంతునుండి పయి కాగతమై నసదన్నుతోడఁ దా
యీనుహి నమ్మ్రుపేయఁబకు చించుక బాధకు హేతువయ్యెనన్
నామది కెక్కదయ్యె బలునాళులదాఁక నదేమొ భాస్కరా! ౨౯

ఉ॥ ముమ్మరమైన మోహమును మొత్త సమర్థుఁడఁగామి వచ్చి పం
దొమ్మిదవబ్దమందునన దూరుజ లెంతయు నావరించుచున్
వమ్మయిపోయె మేల్తనువు. వానిని వాని భుజింప నీదయన్
క్రిమ్మఱ స్వాస్థ్యమేర్పడియె. కాని పురాస్థితిరాదు భాస్కరా! ౩౦

ఉ॥ మూత్రముతోడఁ దేజమును బోవఁ బొడంగెను నాఁటినుండి యే
మాత్రమొ దాననుండి యణుమాత్రము మార్పును జెందఁ జొచ్చెఁ దా
గాత్రము. పాటవంబునకుఁ గల్గెను లోప మొకింత. ఐనన్
ధాత్రి భవద్ఘృణాబలమునం దనుయాత్ర కృతంబు భాస్కరా!

ఉ॥ ఇంకనుగొన్ని యామయము లింతవొ యంతవొ యాగతంబులై
సంకటపెట్టి కొంతవడి చన్నవి తిన్న ఘనౌషధంబులన్.
కింకరణీయతాజ్ఞుఁడను ఖిన్నుఁడనై మనఁ గొన్నినాళ్ళకున్
జంకి తమంతఁ దామ యవి చన్నవి యందొకకొన్ని భాస్కరా!

ఉ॥ ఉక్తులిఁకేల పెక్కు? లెవియో రుజ లప్డపు డంకురించుచున్
వ్యక్తములై యొ కాకయొ వినాశము నొందుచువచ్చె వెండియున్.
రక్తసమృద్ధమౌచు మెయి రాజిలుచుండిన యన్నినాళ్ళు లీ
ఉక్తవిధంబునం గృతమహో! తనుయాత్ర మదీయ భాస్కరా!

ఉ॥ నాశముఁ జెందుచున్నయవొ నాదు శరీరమునందు గుప్తమై
యే శయనించియున్నయవొ యెవ్వఁ డెఱుంగును గాని మామకీ
నాశయముల్ ప్రజాసముదయంబునకుం దెలియంగఁ జేయుచున్
ద్దేశముఁ జుట్టివచ్చుటకు దేహబలం బది యుండె భాస్కరా. ౩౪

ఉ॥ నల్వదివత్సరంబులక నాదుశరీరమునందు రక్తపుఁ
గాల్వలవేగ మాఁగుటయుఁ గన్గవ నిద్దపు టద్దపుంగవన్
చెల్వును గాంచె. కాని నడునెత్తి విశేషము. తక్కు నొందలన్
మొల్వదు నల్లవెండ్రుకయు. మోము వివర్ణ. మిఁకేమి భాస్కరా!

ఉ॥ దంతము లొక్కడొక్కటి పదంపడి యూడఁగఁ జొచ్చె. కాళ్ళతీఁ
పెంతయు నేర్పడెన్. బలవిహీనుఁడనైతిని. దానఁ జేసి ర
వ్వంతకనిం బొసర్చుటకై యుంగము లోపక పోయె. ఇట్లు బల్
వింతగ నష్ట నేను శతవృద్ధుఁగఁ దోఁచితిఁగాదె భాస్కరా! ౩౭

ఉ॥ దంశనపాతముఖ్యమగు తత్త్వవిరత్వపుఁ జిన్నెలన్నియున్
వింశతిహాయనప్రభృతి వేమఱు మాత్రములోనఁ బోవు ధా
త్వంశమునుండి యేర్పడియె నంచు వచించె నొకం. డతండు తా
భ్రంశ మొకింత లేని మతిపాటవమున్న భిషక్కు భాస్కరా! ౩౮

ఉ॥ బందరువాస మాయనది. పండితుఁడుం గవితామతల్లికిన్
విందును నైన చెళ్ళపిళ వేంకటశాస్త్రులుగారి శిష్యుఁ డా
నంది. కవిప్రియుండు. కరుణంగని యార్తుల మర్మివార్యపున్
క్రిందులె పాపు. శేషగిరిరావని పిల్చు జనంబు భాస్కరా! ౩౯

ఉ॥ శ్రీలఁదలిర్చు బందరుపురింగయి సేయుచుఁ జేర్మిమైని హై
స్కూలునఁ బండితుండుగను శోభిలు వేంకటశాస్త్రిగారికిన్
బాళి భజించిరా నరుగుపట్టల నాగిరిరావుతోడుతన్
చాలినయంత సౌహృదము నాకు ఘటిల్లెఁగదయ్య భాస్కరా!

చం॥ బలమఱి ప్రొస్తవార్ధకుని భంగిఁ గనంబడుచున్నయట్టినా
నలువదియొక్కవత్సరమునన్ మఱి బందరుఁ బోఁ దటస్థమై
తెలిపితి నాదు దుస్థ్సితిని దెల్లముగా గిరిరావుతోడుతన్.
సలిపెను దచ్చికిత్సకుఁడు చయ్యన మూత్రపరీక్ష భాస్కరా!

ఉ॥ ఇర్వదియేండ్లనుండియును నేగెడి సారము దాననుండి నన్
పర్వఁగనున్న నంజురుజ బాగుగఁ దోఁచెను రక్తప్రతిక్రియా
ధూర్వహుఁడైన యాయనకుఁ. దోడన స్నేహితుఁడౌటఁ దద్రుజా
గర్వమడంచు మందు నిడె. కైకొని తింటిని నేను భాస్కరా! ౪౧

ఉ॥ సంహననంబు కొంత బలసంయుతమయ్యెను దాన. తద్రుజా
సంహృతి యాటకాఁదలఁచి స్వాస్థ్యమునొందితి. షట్కరత్తు లే
యంహతికిన్ వశుండనయి యాత్మనుగుందక భక్తినొందలన్
సంహతలంబుఁజేర్చి సురసంస్తుతిఁ బుచ్చితి నెట్లొ భాస్కరా! ౭౨

ఉ॥ అప్పటి కామవాతమను నామయ మొక్కటి యంకురించుచున్
దెప్పర మిద్దినా కటులె ధీరత మూడు నెలల్ సయించితిన్.
ముప్పుకు మూలమయ్యె నది.మూలన త్రోయను సిద్ధమయ్యె.హా!
చెప్పెదఁ దత్స్వరూపమును దిన్నగనీ కవధారు భాస్కరా! ౭౩

ఉ॥ జానువునందు మున్ మొలిచి చల్లగ నొప్పి యదే క్రమంబుగన్
మారినయి తుంటిలోని కతిమాత్రముగం బొడువం దొడంగె. ఆ
పైనను రెండుపిక్కలును బల్మిని రోట నలంగఁబొడ్చిన
ట్లైనను క్షోభపెట్టె. ఇఁక నక్కట! ఏమివచింతు భాస్కరా!

ఉ॥ దేహమునందు వ్యాప్తమగు తీఅని తీఁపుల తోడఁ గూడి నేన్
గేహమును డి కా ల్కదపనేరక గర్తపురిన్ వసింప శి
ష్టా హనుమన్మనీషి కని సన్మతి బుల్సు ప్రసాదరావుతో
స్నేహము గూర్చి నిర్వ్వరుని జేరిచి యొక్కట వేగ భాస్కరా!

శా॥ ఆయుర్వేదకలావిశారదుఁడకా కాంగ్లేయభాషావిదుం
డాయార్యుం. డమలాపురోరుభవనుండై కూడఁ దత్కాలపుం
దాయూరన్ ఘనవైద్యుఁ డీతఁడనుపే రార్జించియున్నాఁడు. మే
ధాయుక్తుం. డవధాని. సత్కవియు విద్వన్మిత్రముల్ భాస్కరా!

మ॥ హనుమచ్ఛాస్త్రిలు మందు మందు వెల యెంతౌనో వచింపంగదే
అని ప్రశ్నింపఁ బ్రసాదరావు మదిఁ దా నంగీకరింపండు. కై
కొని భక్షింపుఁడు వెన్కఁజూతమనువాక్యం బల్కయట్లిచ్చుచున్
తిని సారోగ్యుఁడనైతి నొక్క నెలకే తేజంబురా భాస్కరా! ౭౭

చం॥ ప్రకటభిషక్క శేషగిరిరా. వతఁడిచ్చినయౌషధంబు వే
ఔకస్థితి పట్టకుండ నపు డోమెనె కాని యణంపదయ్యె మా
మకమగు మాత్రదోషమును. మందు తదంతికమందె యుండి పూ
నికమెయిఁ జాలినంత తిన నే. నద కారణ మిందు భాస్కరా! ౭౮

శా॥ తత్తేజఃక్షతినుండి నాదు బలుమై దౌర్బల్యభూయిష్ఠమా
టత్తేజస్వి ప్రసాదరావు కని తా నం దింకఁగొన్నాళు లా
యత్తిన్ నిల్పి ప్రదత్తభేషజముచే నారోగ్యముం గూర్చి నన్
బుత్తెంచం బదియేండ్లు మున్ని బలసంపూర్ణుండనై భాస్కరా. ౨౯

ఉ॥ ఉల్లమునందు నిన్ నిలిపియో మఱి నిల్పకొ యర్ఘ్యపున్ మిషన్
నీళ్ళను విప్పుచుంటి. మఱి నిత్య ముపస్థితిఁ జెప్పుచుంటి. నీ
పేళ్లు పఠింప కెన్నడును బెట్టియెఱుంగను ముద్ద నోటిలో.
చెల్లని త్వత్ప్రసాదమును స్వీకృతిసేయుట కింక భాస్కరా!

చం॥ నిలిచెద నీదుకట్టెదుట నే నపుడప్పు త్వదేకదృష్టితో.
కొలిచెద మానసంబునను గూరుచుచున్ సకలోపచారముల్.
పిలిచెదఁ బావనంబులగు పేరుల. దీనికిఁ ద్వద్వితీర్ణమా
ఫలము ప్రసాదరావు. పలుభాషలతోడ నికేల భాస్కరా! ౩౧

ఉ॥ నాల్నెల లట్టె యుంచుకొని నా బలహీనతఁ గీళ్ళనొప్పులన్
కాల్నడ సాగనంపుటయు కా కల బుల్సు ప్రసాదరా వికే
వేల్నలిగల్గినన్ మఱొక వెజ్జు స్మరింపకుఁ. డేన యెప్డు మీ
మే ల్నడిపించుచుందునని మిత్రజనుస్త్వము చాఁటె భాస్కరా!

చం॥ నలువదియేడవబ్దమది నాకు. తదాది పదేండ్లదాఁక నే
నలియును లేక పత్రికను నప్పితి. దేశములం జరించితిన్.
తొలుతటిభార్య పోవ మఱి తోడన పెండిలిఁ జేసికొంటి. ఆ
కులసతియందుఁ గాంచితిని కొడుకులఁ గూఁతును బ్రీతి భాస్కరా!

ఉ॥ వ్రాసితి వ్యాసరాజముల వంచిన వెన్నదు మెత్తకుండఁగన్.
చేసితిఁ బద్యపున్ రచన నేఁ బదివేలకు లోటులేనటుల్.
డాసితిఁ గాల్నడన్ రయము దవ్వులనుండినయూళ్ళ. ఇంతయున్.
గాసిలఁ ద్వత్ప్రసాదపరికల్పితదార్ఢ్యముకల్మి భాస్కరా!

ఉ॥ ఏఁబదియేడవబ్దమది యింటుక వచ్చెనొ లేదొ వచ్చినా
పైఁ బడె శీతపున్ జ్వరము. పక్షమొ మాసమొ యేడిపించె. ప
దేబెలొ వైద్యశాల నట దివ్యతరౌషధమే లభింప కే
ఏఁబదినాళ్ళకో చివర కే జ్వరముక్తుఁడ నైతి భాస్కరా! ౩౩

చం॥ వడివడి నేగె నింక నొకవత్సర మెప్పటియట్టు. లింతలో
నడుమున నొప్పి యేరుపడి నన్ బడఁ ద్రోసెను బూర్తిగాను. కా
ల్లడుగను వంగ లేక సుసుఖంబుగ నేలను గూరుచుండలే
కొడలు వశంబుగాక యయయో యనికుందఁగ నయ్యె భాస్కరా!
చం॥ కుదురుగఁ గూరుచుండి యొకకొంచెము వ్రాయఁగ లేకపోయితిన్
పదుగురు బాగనంగ నొకపద్యము వ్రాయఁగ లేకపోయితిన్.
పదము కదల్చివైచి పదిబారలు నడ్వఁగ లేకపోయితిన్.
హృది ముదమేదియేది పొనరింపనుజాలకపోతి భాస్కరా! ౫౭
చం॥ నడుము ప్రధాన మంతకుఁగనన్. మొద లానడిమింటిచట్ట మే
ర్పడిన నమర్చుకోఁదగెడిఁ బై సమలంకృతి. తద్రిథాకృతిన్
తొడిగినఁ గడ్డు నడ్చునిఁక, తొట్రుటిచట్టమె లేకయున్నయ
ప్డడుగును మీఁదునుండియును నంతయు వ్యర్థముగాదె భాస్కరా!
చం॥ అడుగును మీఁదునన్ నడుము నన్నియు నున్న నెయేదియేనియున్
నడుచును. మత్తనూరథమునన్ నడిచట్టము కీడ్పడం బదం
పడి యెటు దేహయాత్ర జరుపన్ వలెనో తెలియంగ రాక చే
డ్పడుదుఁ బ్రసాదరావ రహి భావమునం బడె వచ్చి భాస్కరా!
మ॥ పదినాల్గిట్లనుభూయమానకటిరుగ్బాధుండనై యంత ని
ర్వదియో ముప్పదొ యోజనంబులపయిన్ వర్తిల్లుసత్సంపదా
స్పదమౌ నయ్యమలాపురంబునకుఁ బ్రస్థానంబుగావించితిన్
సదయస్వాంతప్రసాదరాయవిహితస్వాస్థ్యుండఁగా భాస్కరా! ౬౦
మ॥ మెయి స్వాధీనమునందు లేనికతనన్ మిత్రౌకముం గూర్చియే
అయినన్ నేను గుటుంబయుక్తముగనే యానంబు గావించుచున్
దయమానం బగు మేటిపుష్పగిరిసంస్థానంబు దర్శించి మా
ద్వ్యయువిత్తాత్మకసత్ప్రసాద మట నొందంగోరితిన్ భాస్కరా!
మ॥ దివసద్వంద్వము రెంటపాళ్ల రహిఁ దత్పీఠంపుసాన్నిధ్యమం
దు విలంబంబొనరింప నందులకు నాతోఁబుట్టుబిడ్డండు వ
చ్చి విచార్యం బనివార్యముల్ మఱియు నాచేఁగార్యముం బూర్యమౌ
వ్యవహారంబునకై మరల్చె నను దుష్పాకంబునన్ భాస్కరా!

ఉ॥ స్వవ్యథ సైపన మదిసస్మృతిఁజేసి మదీయభ్రాతృపు
త్రివ్యవహారనిర్వహణతత్పరచిత్తత నిల్లు చేరుడున్
నవ్యముగా బయల్వెడలె నాడుపిఱుందునఁ బిక్కనొప్పి పూ
ర్వవ్యథ యాఁగె. దీనఁగలవాస్తవికార్థ మదేమొ భాస్కరా !

చ॥ వడవడిఁ గూరుచుండఁగను వంగను లేవను జేతఁగాక పె
ల్లుడికెడినాకు నాదునొడ లోలి నధీనముకాఁదొడంగినన్
నడిచిన శ్రోణిజంఘఁ గలనాడులు లాగుటఁజేసి తుంగఁబో
విడుచుచు మొద్దు నెత్తుకొనుపోఁక ఘటించె నిఁకేమి భాస్కరా !

ఉ॥ రాకకుఁబోకకుం బిడుగురాళ్ళ సమీకము జానపాటి. కే
వీఁకనొ స్త్రీలు బాలకులు వృద్ధులునుం జరియించుచుందు రా
ఏకపదిన్ సదా. అచటి కేగను రా నసమర్థమాటయే
కాక మదంగ మన్నిటికిఁ గానిదియయ్యెఁ గదయ్య భాస్కరా !

ఉ॥ గ్రామబహిస్స్థలంబునకె గ్రక్కున నేగ నశక్యమాట నె
న్నో మజిలీలు వేయుచు నెటోచని రావలసెన్. బజారులో
ఏమియొనర్ప నేగినను నెన్నియొ తిన్నెల విశ్రమించుచున్
ధామముఁ జేరఁగావలసె, తాల్మిచెడన్ వలసెంగ భాస్కరా !

చ॥ కదలి పద్దెదుహజ్జలను గట్టిగఁ బెట్టుటతోనె లాగఁగన్
మొదలిడుఁ బిక్కలోనినరముల్. మఱికొంచెముదూర మేగ నా
ఒదవిననొప్పి పెద్దయగు. ఓరుచుకొంచు నటే చనంజనన్
తుద కడు గెత్తరాక భువిఁదొట్రిలుచుం బడుచుందు భాస్కరా !

చం॥ విసికి ధరిత్రిఁ గూలఁబడి వేమఱుఁ గేల్గవఁబట్టి జంఘ వే
పిసికి యొకించుకంతశ్రమ పెద్దయుఁ బ్రొద్దునకున్ శమించుడున్
మసలక లేచి వెండియుఁ గ్రమంబుగఁ గొంతగమించి వెండియున్
పిసుకుచు లేచి నడ్చుచును బిట్టుశ్రమం బడుచుంటి భాస్కరా !

ఉ॥ పిక్కకునుం బిఱుందునకుఁ బేరిమినుండినసూత్రమేమొ యం
దొక్కటి నొవ్వ రెండవదియుం గడునొచ్చెడి నద్దె. ఒక్కచో
ఎక్కువయైన వేఱొకట నెక్కువయౌ. ఇటు రెంటిసందునన్
చిక్కితి. చిక్కుచుంటి, బలుచిక్కిది. ఏగతిఁదీర్తు భాస్కరా! ౬౯

ఉ॥ పిక్కపిఱుందులం దఱచుపీఁకుడు గానము మానవాళి. నా
ఒక్కనికోసమే ద్రుహిణుఁ డోపికతోడ సృజింపఁబోలు. అ
మ్మక్క! భిషక్కులొక్కరును వ్యాధ్యభిధానము చెప్పలేక యే
ప్రక్కలుచూతురొక్కొ యిది ప్రాతయులంతయెయైన భాస్కరా!

ఉ॥ దగ్గఱ వైద్యు లెవ్వరును దానిస్వరూప మెఱుంగరైరి. ఇం
కగ్గిరిరావొ తాను గబురంపుచునుండు ప్రసాదరావొ తా
మిగ్గదముం గుదుర్తురని యెంతయు నమ్మకముండె. వారలన్
డగ్గర నెంతకుం దెలిపి నాకుఁ దటస్థముగాదు భాస్కరా! ౭౧

ఉ॥ చన్నవి రెణ్నెలల్. పనులు సాఁగ వొకించుకగూడ. అప్డునా
కున్న యసాధ్యమైనపని యొక్కఁడె. అయ్యది యెద్దియన్న నా
అన్నకొమాళ్ళపాలఁ గలయప్పుపరిష్కృతి. అద్ది యెన్నినా
ళ్ళున్నను దీరదయ్యె. అదియున్ మదదృష్టము కాదె భాస్కరా!

ఉ॥ తీరియుఁ దీరకుండఁగనె తీరిక యించుక నాకుఁ జిక్కుడున్
దూరగతామలాపురముత్రోవను బోవక యంతకన్నన్
చేరువయైన బందరును జేరఁగఁబో గిరిరావుగారు నన్
గౌరవబుద్ధిఁ జూచి యొసఁగందగువాని నొసంగె భాస్కరా! ౭౩

చం॥ నలువదియేండ్లప్రాంతమున నాకుఁ దదర్పితముల్ సులోచనం
బులు. పదునాలుగేడు లవి పుస్తకము ల్చదివించె. వానితో
కలహని లేకపోయె నిఁక. గ్రంథము లేవియు లేక చూడఁగన్
కలిగితిఁ గావి దూరగము గన్గొనఁజాలఁగనైతి భాస్కరా!

ఉ॥ తద్దయు దూరదృష్టి యటుతగ్గుటయున్ గిరిరాఘునొద్ద నీ
అద్దములున్ లభించుననునాస మఱెవ్వియుఁ బెట్టుకోకయే
ప్రొద్దులుపుచ్చుఁబుచ్చ నటుపోవుట నాఁటికి సంభవించె నా.
కద్ది వచింప నాతఁ డపు డక్షుల నద్దము లుంచె భాస్కరా!

ఉ॥ చెప్పితిఁ బిక్కలాగు. డది చిన్నయులంతయుకాఁ దలంచుచున్
చప్పున నేదొ యూఁగడఁగె. చన్నవి కొన్నిదినంబు. లెంతకున్
నొప్పి శమింప. దన్మదురునోదన మూత్రపరీక్షచేసి. తా
అప్పుడు ధాతుపాతమును నాతఁ డెఱుంగఁగఁగల్గె భాస్కరా! ౭౬

శా॥ ఆయోజకక్షతి ముక్ గ్రహించినఘనుం డాతండె. ఎన్నాళ్లనాఁ
డో నైయుండినకార్యమాట మఱచెన్. యోజించె న పెంతయు
స్థియుక్తిం గటిజంఘులెంతయును నాస్తింజేఁతకుం గారణం
బీయోజకక్షతియే యటం చెఱిఁగె. మం దిచ్చెం గృపన్ భాస్కరా!

చ॥ ఇరువది వాసరంబులకు నిచ్చుచు మందును గోదుమన్న మే
మఱక భుజించుచుండుఁ డిఁకమాపుల నంచని చెప్పిపుచ్చె నే
నరిగి యదేప్రకారముగ నన్నము మందును దింటిఁగాని నా
పిఱుఁదును బిక్క చక్కనయి పెంపువహించె వదేమొ భాస్కరా!

శా॥ గోధూమోదనఖాదనంబుననొ తద్దుర్వ్యాధప్రాశన
ప్రాధాన్యంబుననో నిరంతరకృతాభ్యాసంబునం జేసియో
బాధల్ సైఁచుచు దూరమేనియు గమింపంజాలితద్వార్త నే
నాధీమంతునిగూర్చి వ్రాసితిఁజుమీ హర్షంబునన్ భాస్కరా!

శా॥ నే మున్నిచ్చినమందె విల్చి యదియున్ నేమంబునన్ రాత్రి గో
ధూమాన్నంబును దించుఁ గొంతవడి యొందుంబోక స్వాగారవి
శ్రామంబుం గయికోఁ గ్రమంబుగ భవజ్జంఘామయం బాగునం
చామిత్రుండు జవాబువ్రాసె నపుడే యత్యాదృతిన్ భాస్కరా!

మ॥ ఎవ రేవ్రాఁతలు వ్రాసినన్ నలువ మున్నే వ్రాఁత దా వ్రాసెనో
అవు నామాదిరిగాను గాన నిఁక నెట్లామందుఁ దెప్పింతు? మ
ద్భవనంబంద యెటు ల్వసింతు? నిలిపెన్ భ్రాంతియకార్యంబె న
న్నివలం గాలిడకుండ నాల్గునెల లింకేముందుదున్ భాస్కరా!

మ॥ ధనమా చాలినయంత లేదు. మఱియున్ ధర్మప్రచారార్థమై
మును స్థాపించినమాసపత్రిక నెటో పోషించుచుండన్వలెన్.
మను ముద్రాక్షరశాలలోన ఋణ మేమాసార్థ మామాస మీ
యను లేకుంట. ఇఁకెట్టు లుందు నొకచో నానందినై భాస్కరా!

ఉ॥ అర్థసమృద్ధి లేదు మొద. లందుల కట్టిటు పోయిరాక యే
అర్థము నిర్వహించుకొనునర్హత లేక తపించుచుండునీ
వ్యర్థన కంఘ్రిలాగుడున కావల నప్పలలాగు డెక్కుడై
అర్థన కన్యదేశముల కన్నె. ఇఁకేమనువాఁడ భాస్కరా!

ర3

చం॥ అరిగి నిజాము దేశమున యానము లెవ్వి లభింపనట్టికా
సరణులఁ బిక్కలాగుడును సైఁచుచుఁ గాల్నడయే పొనర్చి రా
తిరులను గోదుమన్నమును దించుఁ గ్రమంబుగఁ బత్రికాభృతుల్
తిరిగి వసూలుచేయు నెడ దేహముడస్సెఁ గరంబు భాస్కరా! ౮౪

ఉ॥ డస్సినయట్టిదేహము హఠంబున వచ్చి జ్వరంబు సొచ్చుదున్
భిన్న రుచింప 'కర్హమగుభేషజ మిచ్చెడివా ర్లభింప కే
నుస్సురటంచు స్వీయమగు నూరును జేరితిఁగాని యెంతకున్
లెస్స వహింపలేక శకలీకృతచిత్తుఁడ నైతి భాస్కరా! ౮౫

మ॥ జ్వరముక్తుండనుగాక కొన్నియహముల్ స్వాద్వన్నపానంబులం
దరుచిం గొన్నిదినంబు లభ్యవహృతం బౌనన్న పానీయముల్
త్వర జీర్ణింపక కొన్నినాళ్లు మలనిర్బంధంబునం గొన్నినా
ళ్లరికట్టంబడియున్నవాఁడ నిటులే యార్మాసముల్ భాస్కరా! ౮౬

ఉ॥ బొత్తిగ లేవలేకయును పూని పదంబులు పెట్టలేకయున్
రిత్తగ నున్నదంతయును రెండెనెలల్. తరువాత వెండియున్
క్రొత్తకవిత్వమున్ నడచె. క్రొల్లగ వ్యాసములన్ లిఖించితిన్
విత్తముపొంది నూళ్లపయి వెళ్లి చరించుచునుంటి భాస్కరా! ౮౭

ఉ॥ ఏకవనంబు గూరుపకె యేబలువ్యాసములన్ లిఖింపకే
ఏకడ కేగిరాకె మఱియె ట్లిఁకనాగరఖండముఖ్యగ్రం
థాకరమై మనీషిహృదయంగమమై యలరారుపత్రికన్
సాఁకఁగలాఁడ? ధర్మమును జాటఁగలాఁడను నేను భాస్కరా

శా॥ సారాస్వీతపురాణధర్మనిజభాషావ్యాఖ్యనోరుస్పృహన్
ధీరంమన్యవిచారదూరజనతాధిక్కారకృత్యాదృతిన్
ప్రారబ్ధార్థము సాఁగుచుండవలెనన్ భావస్థమాపూన్కి ని
ట్లారాటంపడుచుంటిఁగాని యగునే సారోగ్యతన్ భాస్కరా! ౮౯

ఉ॥ పిక్కపిఱుందులందుఁ గలపీఁకుడడంగదు. నోటికన్నమున్
మిక్కిలి పోదు. పోయినది మిత్తికి దీటయి పొట్ట యంతయున్
నొక్కు. శకృత్తు వెల్వడదు. నోటియుసహ్యత తీఱు. దొక్కనా
ఉక్కును లేమియుం గతములూఱటలేక చరింప భాస్కరా! ౯౦

చ॥ గదమును రూపుమాపుటకు గట్టిప్రయత్నము చేయకుండ నే
అది యిది తించు నూటడిల కట్టిటు బిట్టుభ్రమించుచుండుదుఁ
మెదు కొంకయింతయుఁ రసనమీఁదికిఁ బోవక మై యసారమై
వదిలముగాను లేచుటకె పాల్పడదయ్యె నిఁకేమి భాస్కరా!

మ॥ అలగుంటూర్పురి నష్టై నాకుఁ గడు వేగ్రఁగా పత్రికాకార్యమే
ఒలయుంబోవుట సంభవించి ఘనవైద్యుం డఁ యశశ్శ్రీకిఁ దా
వలమౌ సత్కవితాన్వయాబ్ధిశశి సుబ్రహ్మణ్యులోగింటిలో
పలఁ గాల్వెట్టుడు నాతఁ డాదృతి నిడెం బాధ్యంబు ముఁ భాసరా!

శా॥ హిందూవైద్యులఁ జూచుమాత్రమునఁ జేయింజూపు నార్తప్రజా
బృందంబుంబలె వ్యాధిపీడితుఁడనౌ నేఁ నాదు చైఁజూపుడుఁ
కందమ్ము ల్పుకుళించి యాతఁడు మదిం గావించి ధ్యానంబు నా
చందం బేరు వచింపకుండ నుడివెఁ సర్వంబునుఁ భాస్కరా!

శా॥ దత్తాతిథ్యత నింటనుంచుకొని యాతం డౌషధం బీయ న
ట్లాత్తం బగ్నికుమారముఁ మెసవి మధ్యాయాతమౌ వ్యాధి కిం
చిత్తుఁ లేక నశించినట్లగుచు దానింగూర్చి తర్వాత నే
ఎత్తుఁ లేక యథాప్రకారముగ నే యేనుండితిఁ భాస్కరా!

శా॥ జంఘాశ్రోణిశిరాళి గుంజు టది యీపన్మాత్రముం దగ్గ కిం
కం ఘుంకారము సేయుచున్నది కదుఁ. కాయంబు నిస్సార. మీ
సంఘర్షంబుననుం జికిత్స కవకాశం బబ్బ దేమందు మ
జ్జంఘాలత్వవినాశ కాలమది సంప్రాప్తంబుగా భాస్కరా! ౯౧

ఉ॥ కావున నన్న మిష్టమయి ఖాదితమైనది జీర్ణమౌటకుం
జేవ యొకింత యేరుపడి చిన్నగఁ గుంటినడఁ గమింప నేఁ
త్రోవలు సాఁగుచుండుటకుఁ దుష్టిని జెందుచునుంటిఁగాని నా
భావిమహాపదఁ మదిని భావనసేయఁగనైతి భాస్కరా!

మ॥ జ్వర మంతర్గతమౌ టెటుంగ కెటో కాల్సాఁగుంగదా యంచు నే
మరలంబోతి నిజాముదేశమున కార్యార్థంబు లోమీఁదటఁ.
తిరుగంజాలితి నొక్కమాస. మటుపై దేహస్థమైయున్న యా
జ్వరమే శ్రీముఖవత్సరాది సరిగం బైకుబ్బెఁ దా భాస్కరా! ౯౨

ఉ॥ ఆ జ్వరబాధతోఁడ నలయాడవరంబును జేరఁబోవుడున్
యజ్వవిపశ్చిదాదివిపులామరపూరితమా స్వగేహముం
దుజ్వలదుగ్రతేజుఁడయి యొప్పుపరాంకుశరాట్టు దానిఁ దా
రజ్వవరుద్ధమైనపసిరాణ నొసర్చె రయంబ భాస్కరా!

శా॥ ఓనారాయణ! రామ! కృష్ణ! హరి! అం చుచ్చైర్ధ్వనాదంబుతో
నే నత్యంతము బాధనొందుటను దా నీక్షింపఁగా లేక యా
క్ష్మానాథుండు స్వవైద్యతల్లజులతో సంధించి యోజించియున్
క్వైనాచేత జ్వరంబు గట్టివయిచెన్ వైళంబుగా భాస్కరా!

శా॥ బద్ధంబైనజ్వరంబు నన్ను మిగులన్ బాధింపలేకుండుటన్
శ్రద్ధం దన్నృపురాణి సత్య తనదా జైమీఁదుగాఁ బథ్యమున్
సిద్ధంబుం బొనరించి పెట్టుటను గించిత్కించి దారోగ్యసం
సిద్ధింగాంచుచు నుంటి మాస మచటన్ క్షేమంబుగా భాస్కరా!

చ॥ దొర దొరసాని యాదరముతో ననుఁజూచుచు మత్సపర్యలన్
జరుపుచునుండి రన్వహము. సంతసపెట్టుచు నుండి. రైనన్
జ్వరము సమూలమై చనదు.పంపరు నన్ స్వగృహంబునుండి వార్.
హరహర! కూపకూర్మమయి యట్లె వసించితి నింక భాస్కరా!

చ॥ జ్వరము సుసూక్ష్మమాటఁ గడుసంకటపెట్టదు. పథ్యపానముల్
సరిగ నమర్పఁగాఁబడెడి. జాయువు వేళకు భక్ష్యమాణ. మీ
కరణిని లేదు లోప మెట. కాని శిరస్థితమైనకార్యపున్
భరమె త్వరంబొనర్చుటయుఁ బైనము సేయఁగనయ్యె భాస్కరా!

శా॥ చందా ల్చాలవసూలు కావలయు. ఆచందా ల్వసూల్చేసి మున్
ముందే సార్థశతంబురూపికలు తన్ముద్రాక్షరాగారముం
దండింపన్ వలె. అంగిరోబ్దముది యాయ. వృద్ధి యాకుండ నే
క్రిందుల్వ్రాచినఁ బత్రికన్ మరల ముద్రింపింతె వార్ భాస్కరా!

ఉ॥ పత్రికయే మదీయమగు ప్రథమాత్మజ. నాకుఁ బుత్రికా
పుత్రులు పుట్టులోపలనె పుట్టిన. దిర్ఘదినాలు గేం. ద్లిహా
మిత్రము లాకె నాకు. అదె మూలముగం బ్రతిమాస మేను ద
త్పత్రిక సాఁకుచుండవలె దండివ్రతం బది నాకు భాస్కరా!

ఉ॥ చైత్రము వెళ్లవచ్చుటను జయ్యాన సార్థశతార్థమేని త
ద్గోత్రను బత్రికాభృతులు తొల్త వసూలొనరించి వేళకున్
పత్రిక వెళ్లడించుటకె పైనము యాడవరంబునుండి. ఆ
యాత్ర పరాంకుశప్రభునియాత్త కభీష్టముగాదు భాస్కరా !

ఉ॥ ఇంక జ్వరాంకురంబు నశియింపనె లేదు. గమిష్యదధ్వముల్
పొంకము లేక కాల్నడనె పోవఁగఁదగ్గవి. అట్లుగాన ని
శ్శంకగ నిప్పు డేగు నెడ సారె జ్వరార్తి ఘటించునంచు నా
టంకము పెట్టె నాతఁడు. హఠంబున లేచితి నైన భాస్కరా!

ఉ॥ ఆదారఁ జెప్పినట్లె యొకయామడ నడ్చుటయున్ సికిందరా
బాదునఁ బైకిఁబొంగె మఱిపాడుజ్వరంబు. మదూహలన్నియున్
బూదిని బోయునేయి యయిపోయె. ఒడ ల్కడుమండఁజొచ్చె. ఆ
బాదకుఁ దాళమిం డ్రెయినుపైఁ బడనయ్యె ద్రుతంబ భాస్కరా!

చ॥ పడి వడి నిల్లుఁజేరితిని. భార్యను బుత్రులఁ జూచుకొంటి. వె
న్నడికొను వ్యాధినుండి పలునాళులు చేష్టడితిన్. క్రమంబుగా
సుడివడి యన్నపుంగడిని జూచుటకేనియు నోచుకోక పె
ల్లుడికితి. అన్నిటం జెడి యలోయని మూల్గుచునుంటి భాస్కరా !

మ॥ అఱకా ల్దగ్గఱనుంచి నెత్తివఱ కాహా! నాదుమై నిప్పులన్
పొరలింపంబడినట్టు లయ్యెడిది. ప్రేవు ల్వ్రేళ్ళు రా దగ్గి వే
మఱు నాయాసపడంగ నయ్యెడిది. బల్మంచంబు పైనుండి చె
చ్చెర డిగ్గంగ నశక్యమయ్యెడిది. ఇస్సీ! ఏమనన్ భాస్కరా! ౧౦౯

ఉ॥ పిక్కపిఱుందులందుఁ గల పీఁకుటటుండఁగ నూతనంబుగన్
తక్కుశరీర మంతటను దద్దయుఁ బీఁకఁదొడంగె రేబవల్.
కక్కడుకూఁతలన్ సతము లప్పెఁడులప్పెఁడు కళ్ల వెళ్లి నల్
పక్కలసహ్యమున్ సలిపె. రాచగళంబు కరంబు భాస్కరా!

చం॥ ప్రతిదినమున్ విరేచనము బాగుగఁగామిని విష్ఠచేతఁ బూ
రిత మగుకుక్షినుండి పులితేన్పులు పుల్లనికంపులున్ విని
ర్గతమయి యేవముంగొలుపు. గర్భము బర్వగుచున్ వికారపున్
గతుల మదింగలంచు. తొలికర్మవిధం బది యేమొ భాస్కరా !

చ॥ నడికొని మాత్రవేసికొనునాఁడె విరేచన. మల్లనాఁడు వెం
బడిఁబడి పెక్కువారములు పంపు బహిస్థలి. కన్నిసారులున్
నడువఁగలేక చావవలె. నల్ల రవంతయు లేక యెంతయున్
మిడికెడి పాదరోగి కది మిక్కిలికష్టముగాదె భాస్కరా! ౧౧౩

మ॥ ఘనవైద్యుం డొకఁడేని యిప్పటికి మార్గంబునన్ లేనెలేఁ
డనఘుండైన ప్రసాదరావు మదిలో నాసీనుఁడై యున్నవాఁ
డనివార్యంబయి పిక్క చక్కపఱుపన్ యానంబు తప్పెను కుం
డెను. కానన్ మఱి రుక్ప్రతిక్రియకుఁగా నేఁ బూనఁజూ భాస్కరా.

ఉ॥ అట్లని పెక్కురోగముల కాకరమయ్యెను దజ్జ్వరంపుఁ బె
ల్లెట్లొకకొంత తగ్గుపయి నిర్గతిసేయఁదలంచి బాధ నె
ల్లెట్లొ సహించుకొంచు నటులే నివసించితి మాసయుగ్మము. మ
ప్పట్లను గొంత చల్లఁబడె వర్షమ్ము వర్షపురాక భాస్కరా ! ౧౧౪

చ॥ తనువొకకొంత చల్లబడఁ దగ్గెను మంటలు. నోటిచేఁదునున్
తనుతవహించె. ఓగిరము నాల్కకొకింత రుచించె. కాని యా
తినినది వేగ జీర్ణమయి దేహముఁ బర్వదు. పుష్టినీదు. పా
సనమునుగా. దిఁకివ్విధము స్వాస్థ్యమునొందివసింతు భాస్కరా !

ఉ॥ దానను దీన నించుకయు దార్ఢ్యము లేకయుఁ గూరుచున్న త
త్స్థానమునుండి లేచుటకె శక్యముగాకయు నంజగూడ గ
ర్భానఁ బ్రవిష్టమయ్యెనని భ్రాంతుఁడనా తరువాత లేచితిన్
నేను బ్రసాదరావుమనునేలనుగూరిచి యేగ భాస్కరా! ౧౧౬

ఉ॥ తక్కుతెగుళ్ళ నన్నిటిని దత్తదహస్సుల కర్షభంగిగా
ఎక్కడొ యేదొ మందుతిని యే శమియింపఁగఁ జేసికొంచు నీ
ఒక్కటి పిక్కనొప్పి యటు లుంచినవాఁడఁ బ్రసాదరావుచే
ఉక్కడగింప. కాని మఱి హుమ్మని యన్నియుఁ గ్రమ్మె భాస్కరా!

ఉ॥ అన్నియు నన్నుఁ జుట్టుకొని యారుజ లెంతయు బాధపెట్ట న
న్నన్నయటంచు మూలుగుచు నప్పుడు లేచి ప్రసాదరావు స
త్సన్నిధిఁ జేరినాఁడ. మఱి సర్వమునున్ వినిపించినాఁడ. ఆ
ఉన్నతుఁడంతయున్ విని యహోయని యార్చినవాఁడు భాస్కరా!

ఉ॥ ఊరిచి యూరడించి తనరోగమునందె ప్రివేశపెట్టి పె
ల్లోరిమి స్నానపానశయనోదనముఖ్య సుఖోపచారముల్
దారసుతానుజాదికుల ద్వారమునన్ జరిపించు చోషధీ
సార మిడం గడంగె ధృతసారుఁడనైమను నాకు భాస్కరా!

మ॥ అగదంకారజనప్రకాండుఁ డితఁడే యానాఁ బురాణజ్వరం
బు గుదిర్చెన్ మొద.లద్ది నాదుమెయిలో మూఁడేండ్లనాఁడే భృశం
బుగఁ దాఁ జొచ్చి వసించుచున్నయది. ఎప్డున్ వీడిపోఁజూడ కా
కుగదం బెంతయు నేఁచుచున్నయది నన్ గూఢంబుగా భాస్కరా!

ఉ॥ గూఢముగాఁగ నుంచు మెయిఁ గొన్నిదినంబులు పైకివచ్చి నన్
గాఢముగానె యేఁచెడిని. కళ్ళ విశేషము వెళ్ళుటాదిగా
రూఢముతోచువర్తిలెడి రోగములన్నియు దానిభృత్యు. లే
మూఢత నద్దె పోయెనని బుద్ధిఁ దలంచుచునుంటి భాస్కరా!

శా॥ పిక్కం దుంటి సతంబుఁ జేడ్పులచు నా పెన్వ్యాధికంటెం గడున్
పాత్రక్కాలీనమె యీజ్వరంబనియు నీరక్షస్సె మూలంబు తా
దృక్కార్యామయరాజిరాక కనియుం దెల్లంబుగం దెల్పి ముం
దక్కాల్యుంచు తదత్యయంబు సలిపెన్ యత్నంబునన్ భాస్కరా!

చ॥ ఇరువదియేండ్లవాఁడనయి యే మనుచుండిననాఁటినుండియున్
వరఁగెడిమాత్రిదోషము క్రిమంబుగ నన్ బలహీనుఁజేసె. వ
ల్మఱును బలంబురాకకయి మందులు తింటినిగాని యవ్వియ
త్రతి బలకారులయ్యును బదంపడి వ్యర్థముఁలయ్యె భాస్కరా!

మ॥ చెలువా గాత్రమునందు వర్తిలు రసాసృఙ్మాంసమేదోస్థిమ
జ్జలునున్ శుక్రము సప్తధాతువులు. తత్సారంబె యోజస్సు. త
జ్జ్వలదోజస్సె కతంబు దేహబలసంప్రాప్తిన్. తదోజస్సు ని
చ్చలు మాత్రింబునఁ బో బలంబిడునె భైషజ్యంబు లోభాస్కరా!

శా॥ ప్రస్తావంబున సప్తధాతువుల సారంబైన యోజస్సిఁకా
జస్రంబుం జనకుండ నిల్పఁగల భైషజ్యంబె భక్షింపనా
విస్రంభంబున నట్లుచేసినపుడే వేగన్ బలం బబ్బు. లే
కస్రిల్ గాఱ్చుచు నెంతయేడిచినసున్ వ్యర్థంబెకా భాస్కరా!

శా॥ స్వగ్రామంబుననుండి వచ్చునెడఁ ట్రైన్ సామీప్యముం దేనియున్
చే గ్రంథంబులపేటి పట్టుకొని కించిత్తున్ గమింపంగ లే
కుగ్రంబౌ బ్రిడిజీల నెక్కి దిగ లేకుచ్ఛ్వాసముల్ విడ్చుచున్
వ్యగ్రస్వాంతుఁడనైన నాదు బలమూ వర్ణ్యం బిఁకన్ భాస్కరా!

ఉ॥ ఎత్తునఁ గట్టఁబడ్డ తమయింటఁ జెలంగెడు మెట్టులెక్కనే
సత్తువలేని నాదుస్థితి చక్కనెఱింగి ప్రసాదరావు తా
అత్తఱిఁ గొన్నినాళ్ళవఱ కౌషధమిచ్చి మదంగమందునన్
నెత్తురు కొంతపెట్టుటయు నిల్పినవాఁడిఁక దాని భాస్కరా!

శా॥ ఓజస్సంక్షయమున్ గుఱించి యది పోకుండం బ్రసాదించెఁ దా
రాజద్ధ్వజ మింకొకంపు సరుజారాధ్యం డతం. డద్దినే
నోజన్ వింశతిఘుస్రము ల్సైసవుపై నుద్దండమైయుండు నా
ఓజోనాశనరూపమైన గద మెట్లో నాసిలెన్ భాస్కరా! ౧౨౯

చ॥ క్రమముగ బాల్యమాదిగను గాల్మడిలోఁ జనుసప్తధాతుసా
రమును బ్రసాదరావు తన ప్రాజ్ఞతపేరిమి నాఁపినాఁడు. పూ
ర్వము గతమైనసారమును గ్రమ్మఱఁ బూరణసేయ నిమ్మెడన్
తమి నిడుచున్నవాఁడు బహుధా యగదంబులు నాకు భాస్కరా!

చ॥ నలువదియేండ్లనుండియును నష్టినిబొందుచునుండు సప్తధా
తుల బలుసారమున్ మరలఁ దోడని కూర్చుటసాధ్యమంట. వృ
ద్ధుల కిఁక నేమిచేసినను దొంటిబలం బొడగూడదంట. నీ
అలఘుతరప్రసాదమున నాప్యముగానిది యున్నె భాస్కరా! ౧౩౦

ఉ॥ గోడలుదూఁక నాదుమది గోరుటలేదు. బజారులందు బల్
ప్రోడనటంచుఁ బర్వులిడఁబోయి చరించెడు వాంఛలేదు. రో
చేడెలఁగూడి యాడుటకుఁ జిత్తమునందుఁ దలంపులేదు. నా
ఈడునకర్హమైనబల మిచ్చినఁజాలును నాకు భాస్కరా! ౧౩౧

చ॥ ఇఁకఁ బదియేండ్లు మందునని యెందఱో చెప్పుచున్నవార. లా
త్మకుఁ దమిలేని యాబ్రదుకు తద్దయు వ్యర్థము కానఁ బత్రికా
ప్రకటనఁ జేసికొంచుఁ బసిబాలురఁ బెండ్లము నేలుకొంచు నే
సుకముగనుండఁగందగిన శుద్ధబలం బిడుఁ జాలు భాస్కరా! ౧౩౨

ఉ॥ ఒక్క బలప్రదానమున నూఱడిలం జుమి నేను. ఎక్కడో
పిక్కబలంబు లేక యిఁక భీమబలంబును బొందిమాత్రమే
అక్కఱఁ దీర్పఁగాఁగలను. అందునఁ బిక్కపిఱుందులందుఁ బెం
పెక్కుచునున్న లాగుడు క్షయింపవలెం బ్రథమంబు భాస్కరా!

ఉ॥ పిక్కపిఱుందులందుఁగల పీఁకుడు పోకకుఁగూడఁ దానె యీఁ
డొక్కొ ప్రసాదరావు కృప నుత్తమభేషజముల్. ఫలింపదా
ఉక్కలుయత్న మింతవఱ కోజ శరీరబలంబొసంగి మున్
తక్కటి పిక్కచక్కిరహిఁ దార్కొన నుండె నతండు భాస్కరా!

ఉ॥ పిక్కబలంబె ప్రస్తుతము పేరునకేనియు లేదు కాని నా
తక్కుశరీరమం దలఁతి దార్ఢ్యముగల్గెను. దానఁజేసి యే
ఎక్కుడుభక్తి నిన్ను నుతియించుచు నల్లిన పద్దియంబు లి
ట్లొక్కెడఁగూరుచుండి కర మోపిక వ్రాయుచునుంటి భాస్కరా!

ఉ॥ యుష్మదనుగ్రహంబు మెయి నుండవలెన్ బల మింత కాని యా
ముష్మికమో యిఁ కైహికమొ పూని లిఖింపక యూరకున్న య
ర్చిష్మ దదగకరాంబుజము. చిత్తము కాల్పనికత్వపుంగ్రియన్
భీష్మజనన్యమోఘఝురి పెల్లునఁ బోవకయున్నె భాస్కరా! ౧౩౬

మ॥ క్రియమాణంబులు కూరుచుండి యొకచోఁ గేల్దోయి చేఁ జేయు న
య్యాయిచైదంబులు. కాని తక్కఁగల యయ్యంఘ్రిద్వయిం జేయనా
పయనంబాది సమస్త కార్యములునుం బాడయ్యెడిం గావునన్
దయమానుండవు నీవు కావలయుఁ దత్సంసిద్ధికిన్ భాస్కరా!

శా॥ కాలుం జేయియు నాడునంతవఱ కీకల్యాణిఁ బోషింతునం
చాలోచింపక పత్రికావిషయమం దన్నాఁడ మున్నేను. నా
కేలే యాడెడిఁగాని కాలి కకటా! కీడ్పాటు వాటిల్లె. ఇం
కేలా పత్రికనడ్పుదున్? ప్రతిన యిం కెట్లేలుదున్ భాస్కరా!

చ॥ రథకృ దధఃకృ దుద్ధురతరవ్యవహారుఁడ నైనయప్పుడున్
పృథులతరజ్వరాదిపరిపీడితకాయుఁడ నైనయప్పుడున్
ప్రథమకళత్రపుత్రి లిలఁబాసి దివంగతులైనయప్పుడున్
శిథిలత లేని పత్రికకుఁ జేటొనగూర్చెదె నేఁడు భాస్కరా! ౧౩౯

శా॥ చాలుంజాలు వృథాపవాదములు. నీ సత్పత్రికన్ నీవు బి
ట్లేలన్ లేక ననున్ శపింతె యన కీవేదేవు నారోగ్యదున్
గా లోకుల్ వచియింత్రొ చెప్పవలెమున్. కానం గటాక్షించి నా
కాలుం గీలును జక్కఁజేయు మెపుడుం గైమోడ్చెదన్ భాస్కరా!

శా॥ కాలున్ నీవు కుదుర్పకున్న నిఁక నేఁ గావించు కార్యంబె లే
దీలోకంబున. పత్రికన్ మఱియు నాయిల్లాలినిం బిల్లలన్
బాలింపంగ నసమర్థుఁడన్ సరికదా! నాకడ్పె నేఁ బూడ్చుకోఁ
జాలన్. జోలియదారి కేని వలదే సంచార మో భాస్కరా! ౧౮౧

శా॥ కించిద్దూరపుటూళ్ళలో పలి సుహృద్గేహంబు లింకంతకున్
కించిద్ధూరపు గ్రామబాహ్యములె పోఁ గృచ్ఛ్రంబుగా నుండ నా
సంచారంబెటు దూరదూరములకున్ సౌఖ్యంబుగా సాఁగు? ఈ
కొంచెంపున్ స్థితికన్ననున్ మృతియె మేల్ కొంచెం బిఁకన్ భాస్కరా!

మ॥ కవితాకాంత యనారతంబునిడు సౌఖ్యం బాస్థఁ గైకోకయున్
స్వవధానంబులుచూపి యెల్లకడలన్ వ్యాప్తుండఁగాఁ బోకయున్
వివిధాస్థానములం జరించి పిలుచన్ విత్తాఢ్యుఁడం గాకయున్
భవసాఫల్యము పత్రికావనముగా భావించితిన్ భాస్కరా! ౧౮౩

శా॥ కర్మత్యాగులవ్రాఁతలిందు మిగులన్ ఖండించితిం బేర్చి. బి
ట్టోర్మిన్ నాగరఖండమాదియగు పెక్కుగ్రంథముల్ వ్రాసియున్
పేర్మిం బ్రాక్తనసత్ప్రబంధములఁగొన్నింటిన్ సమార్జించియున్
ధర్మిష్ఠంబగు దీన ముద్రితములుం గావించితిన్ భాస్కరా! ౧౮౪

శా॥ తాదృక్పత్రిక నాఁపఁగావలసె నా దౌర్భాగ్యపుం బేర్మిమై
ఈదానంగల దుఃఖ మాఁపుకొన నా కేదారి గన్పట్ట. దా
మోదం బేది సదా యిటు ల్వనఁగా ముఖ్యంపుబీజం బెయా
పాదవ్యాధిఁ గుదిర్చి పత్రికను నం బాలింపవే భాస్కరా! ౧౮౫

శా॥ పాదాధారము లల్ల పిక్కపిఱుఁదుల్. పాదంబు నారెండునన్
మీఁదన్ తేనిది యూఁద దుర్వి. కనుకన్ నేఁ బాదశబ్దంబె యీ
బాదన్ వాడుచునుంటినంచు మదిలో భావించి వేవేగ నా
పాదవ్యాధిఁ గుదిర్చి పత్రికను నం బాలింపవే భాస్కరా! ౧౮౬

శా॥ పాదం బాది సమస్త దేహమునకున్. పాదంపుఁ గండ్లన్ వినా
ఈ దేహంబను తేరు సాఁగ దిల నొక్కింతేనియుం గాన స
ర్వాధారంబయి నాకునెప్పుడు తనూయాత్రం బ్రసాదించు నీ
పాదం బాది గుదిర్చి పత్రికను నం బాలింపవే భాస్కరా! ౧౮

ఉ॥ శంఖమునూఁదిచెప్పెడిని శాస్త్రము లెల్లెడలన్ 'శరీర మా
ద్యంఖలు ధర్మసాధన' మటంచు సదా. అటుగాన నట్టిమేన్
పేంఖితమైనపక్షమునఁ బెద్దయనర్థము సంభవించు. త
ద్రింఖణ మబ్బకుంటకె నుతించుచునుంటిని నిన్ను భాస్కరా!

ఉ॥ కాలునఁ దీఁపు. గుండె దడ. కంఠమునందునఁ గళ్ల. చక్కగా
కాలమునన్ విరేచనము గామి. సమృద్ధబలంబు లేమి. అ
ద్దాలు ధరింపకున్నయెడ దవ్వులఁ జూపులు పోమి. ఇట్టివే
బోలెడువ్యాధుఁ లిట్టిమెయి పుణ్యసుసాధనమా నె భాస్కరా!

ఉ॥ వేమఱుఁ గళ్లకళ్లయని పేర్కొనుచుంటిని నిందు నొక్కరు.
క్కామవివృద్ధియంచు గదహారులు చెప్పుచునుంద్రు దాని. త
న్నామము శాస్త్రము౦ దటు కనంబడుచున్నది. శ్లేష్మవృద్ధిగన్
పామర వైద్యులంద్రు. విను బాధవిధంబు వచింతు భాస్కరా!

చ॥ ప్రథమము జీర్ణకోశమును బర్వ నపక్వపదార్థ మొయ్యనన్
పృథువయి గ్రీవకెక్కి కడుబిట్టుగ గట్టును సద్దులోఁడఁదా
పృథివిఁ బ్రవిష్టమావటకుఁ బీడితుఁ జేయుచునుండునన్ను. త
త్కథయిది. అద్ది యెప్పుడును గల్గుచునుండును నాకు భాస్కరా!

ఉ॥ ఎచ్చటఁగూరుచుండినను నెంతటికార్యములోన నుండినన్
క్రిచ్చరనేగి యావలకుఁ గంఠగతామముతొట్టె మీఁదికిన్
వచ్చుట కోకరించి మఱివచ్చుటతప్పకవచ్చు. దానినిన్
చెచ్చెర మచ్చమాపఁగదె చేతులుమోడ్చెద నీకు భాస్కరా!

ఉ॥ కండ్లు కుదుర్చుకొంటినెటో కాంచుచునుంటిని దూరగంబులన్.
పండ్లు నమర్చుకొంటినెవో. భక్షణసేయుచునుంటి నన్నియున్.
కండ్లకుఁ బండ్ల కింక నిను గట్టిగ వేడను. తక్కువ్యాధు లిం
కేండ్లనుబూండ్లు పుచ్చ కిపుడే తెగటార్ప నుతింతు భాస్కరా!

ఉ. ఎన్ని దినంబులైనయది యే నమలాపుర మేగుదెంచి ? ఇం
కెన్ని దినంబులీయఁగలఁ డిట్లు మహౌషధముల్ ప్రసాదరా ?
వెన్ని దినంబులుంచి తనయింటఁ బ్రసాదము పెట్టనోపు ? అ
న్నన్న ! అనామయంబునిడి యన్నియుఁ దీర్పఁగదయ్య భాస్కరా !

చం॥ విలువగలట్టిమందులను వేళ కొసంగుటెకాక స్వీయమా
నిలయమునందె నిల్పుకొని నేఁటికి మాసయుగంబునుండి ని
ర్మలుఁడు ప్రసాదరావు తన మంచిని వెల్లడిచేయుచుండె. ఆ
వలఁతి సదుద్యమంబు ఫలవంతముఁజేయఁగదయ్య భాస్కరా!

ఉ॥ రెండునెల ల్గతించినను ప్రేముడి పెంచుచునున్నవాఁడెఁకా
తండు. రవంతయున్ విసుకు తద్ధృదయంబునఁ గల్గ. దిట్టునం
దుండెడిలీపి యగ్రముననుండి క్రమంబుగ హెచ్చునట్లు ప్రా
జ్ఞుండగువాని చెల్మియును క్షోణిఁ గ్రమంబుగ హెచ్చు భాస్కరా!

ఉ॥ ఒక్కప్రసాదరావె కడుయోగ్యుఁడనం బనియేమి ? తమ్ములున్
మిక్కిలిమంచివారు. బుధమిత్రము తత్పిత. అట్టివారియిల్
చిక్కెను నన్నుఁజుట్టుకొను చిక్కులఁదీఱఁగ. వేయునేల? నీ
యొక్క ప్రసాదమే యటుల నుత్తమరూపముదాల్చె భాస్కరా!

చం॥ తమిని బ్రసాదరావె యగదంబిడ నక్కఱలేదు. తమ్ములా
రమణయ రాజె యొక్కఁ డనురాగముతోడ నొసంగువార. లీ
క్రమమున మందులిచ్చుచును గమ్మనియోదన మింటఁ బెట్టుచున్
తమ సుగుణాళిఁజూపు తదుదారులు ధన్యులుగారె భాస్కరా!

శా॥ సద్యస్నూన్నత్రిగ వేదశాస్త్రములునున్ శ్రోత్రంబు సాధించి యా
విద్యారణ్యులునా వశీకృతచతుర్వేదార్థుఁడై ధాత్రి స
త్పద్యల్ తీర్చిన బుల్సుపాపయసుధీపంచాస్యుదాయాదు లీ
విద్యావత్సకుటుంబికుల్ పెరనుడుల్ వేయేటికిన్ భాస్కరా!

శా॥ ధన్యంబైమను తత్కుటుంబ మిటు నం దన్పంగ నేచూడు. నే
దైన్యంబూని యిఁ కెంతకాలమిటులం దత్రిత్యుఁడం గావలెన్ ?
శూన్యాన్యవ్యవహారతన్ మనములో శోకించుచుండన్ వలెన్ ?
మాన్యత్వన్నుతిసేయుచుంటి నిఁక నేన్ మన్నింగదే భాస్కరా!

ఉ॥ ఒక్కనియాకృతింబడసి యుగ్మలినిన్ హరియింపఁగోరినన్
గ్రక్కున నీవె శుద్ధఘుటికల్ మఱి పుష్పవ? కట్లుగాక నే
పిక్కపిఱుందులందుఁగల పీఁకుడుశోకను గోరినం గటా!
ఉక్కివమూని చేత నొకయుండయుఁబెట్ట వదేమి భాస్కరా! ౧౬౧

ఉ॥ పుష్పుఁడు మేనికండలను బూత్రిగఁ గోసి స్ఫుటాగ్ని వేల్చెఁబో
దుష్పథమంచు నీవె యది దూషణఁజేసితి. వట్లుగాక నే
పుష్పసదృక్షపద్యములఁ బూజితుఁజేయుచునుంటి నిన్ను. నా
బాష్పములూడ్చి పాదరుజఁ బాపవదేల రయంబ భాస్కరా! ౧౬౨

ఉ॥ ఉండలకేమి? ఈయుఁగలఁ డుత్తమజాయువులే ప్రసాదరా.
వండగనుండెనాతఁ. డిఁక నందులకై భయమందఁ. గాని నీ
దండిప్రసాదమున్నపుడె తద్బుధుఁడిచ్చెడిమందు రోగమున్
చెందును లేదదేమొుద లిసీ! ఇఁక నేమనువాఁడ భాస్కరా!

ఉ॥ దైవబలప్రవృత్తములు తామగుచుండును గొన్నివ్యాధు. ల
ప్డీవో మఱొక్కదైవతము యీమ దనుగ్రహదృష్టి వెట్టినన్
పోవును. లేకయున్నఁ బొరిపుచ్చుఁ గ్రమంబుగ దేహిఁ. గావునన్
తావకమా ప్రసాదమది తప్పక కావలెనాకు భాస్కరా!

ఉ॥ ఏమనుజన్మనామయము లేబలలీలఁ బ్రవృత్తమైననున్
మామకమైన పాదరుజమాత్రము దైవబలప్రవృత్త. మే
ధీమహితుండునుం దనదు దివ్యతరౌషధరాజిచేత నీ
ఆమయ మాఁపఁజాలమిదె యందులకున్నకతంబు భాస్కరా!

శా॥ దుష్టంబైన మదామయంబు సరవిం దున్మాడి నన్ బంపఁగా
ఇష్టంబైన ప్రసాదరావు తగఁడే? ఈఁడే యనేకౌషధాల్
దిష్టంబొక్కడె తక్కువైనది యిటన్. దేవుండవా నీవు నా
కష్టంబుం బరిమార్చి నష్టగదుఁడం గావింపవే భాస్కరా! ౧౬౬

ఉ॥ సన్నుతిఁజేసి పూర్వమొుకసన్మతి కుష్ఠగదంబునుండియే
క్రిన్న విముక్తిఁ గాంచఁడొకో? కష్టములొందిన యిఁకెంతమంది నిన్
తిన్నగఁ బూజసేయ నవి తీరిచిపంపవు? నన్నుమాత్రమి
క్లెన్నినుతు లొనర్చినను నేఁచనెచూచెదదేల భాస్కరా! ౧౬౭

ఉ॥ కుష్ఠమువంటి ఘోరమును గ్రూరమునై మను పెద్దవ్యాధితో
నిష్ఠ నినున్ భజించు నవనీప్రజ దగ్గఱ. దంతకంటె న
ల్పిష్ఠము నాదుపాదరుజ. ప్రీతినడంపుము. నీదుకీర్తి బం
హిష్ఠముఁజేయ గ్రంథమునె యే లిఖియించుచునుంటి భాస్కరా!

మ॥ కరుణన్ నీవు మదీయపాదరుజ పోకార్తైని యారోగ్యభా
స్కరమన్ పేర విరచ్యమానమగు నీగ్రంథం బగున్ సార్థకం.
బెఱుఁగంగాఁబడు నీమహామహిమ మష్డేవారిచేతన్ ధరన్.
నిరతం బిద్ది పఠించి భూప్రజ యగున్ నీరోగ మో భాస్కరా.

శా॥ రెండేళుల్ పయి రెండుమాసములు నీరీతిం బదవ్యాధికిన్
నిండెన్. మొండిజ్వరం బొకండు మఱి దానింగూడియే యుండె. ఈ
రెండబ్దంబులనుండి యెంతయును నీరెండింటికిం జిక్కి నే
బెండైపోయితి. చెండవయ్య యిఁక నీపీడన్ వడిన్ భాస్కరా!

ఉ॥ మొండిదె యానుగాక. జ్వరమున్ సహమూలముగం బెకల్చె వై
ద్యుండు ప్రసాదరావె. ఇఁక నున్నవి చిన్నవి కొన్నిరోగముల్.
ఖండిత మయ్యెడిం గ్రమముగా నవియేనియు. ఉండుఁగాక. ఆ
కొండికవానికిన్ జడియ. ఘోరము పాదగదంబె భాస్కరా! ౧౭౧

చం॥ అదె నను గ్రుంగఁదీసెడిని. అయ్యదియే వ్యథపెట్టెడిన్ సదా.
అదియె సమస్తకార్యముల కడ్డయి నాదు మదిం గలంచె. ఇం
కదియె కతంబు నాదు తనుయాత్రిలు సాగమి. కేరికేని య
య్యదె యనివార్యమానటుల నాత్మఁ దలంచుచునుంటి భాస్కరా!

మ॥ అనివార్యంబని నేనె బాధపడలే కంచుంటినిం గాని యా
ఘనవైద్యుండు ప్రసాదరావు నెదియుం గావింపకే యూరకుం
డెనె? ఇంజక్షను లిచ్చియేని యెదొమాడ్కిన్ దానిఁ బోకార్పఁదా
తనశక్తిన్ వినియోగపెట్టు నతఁ డేతన్మాత్రుఁడే భాస్కరా!

శా॥ ఇంజక్షన్ బొనరింప నెంచుటయు న డ్డిందుండి యేతెంచెనో
పుంజీభూతములై మొగుళ్ళు కురిసెంబో కుంభవృష్టిన్ సదా.
నిం జూడం బదియైదునాళ్ళదనుకన్ నే నోచఁగానైతి. హా!
సంజన్ నీదునుపస్థితు ల్కనకయే సల్పంబడెన్ భాస్కరా! ౧౭౪

శా॥ మేఘాచ్ఛాదనలేక తీక్ష్ణకరుఁడై మిన్నీవది నీవుండఁగా
నా ఘనస్రింబునఁ జేయఁగావలయునం టాచేయు నింజక్షనుల్.
మోఘంబౌనఁట యట్లుకానియెడ. తన్మూలంబునం జేసి యా
ద్రాఘిష్ఠేక్షణుఁ డాచికిత్స యునిచెం దర్వాతికిన్ భాస్కరా !

శా॥ వర్షం బించుక తగ్గి యాతపము నల్వంకల్ రహిం గ్రమ్మఁదున్
హర్షంబొంది ప్రసాదరావు మఱి నా హార్టుం బరీక్షించె. దు
ర్ధర్షంబై యట స్పంద మెక్కుడగుచుం దానుంట గన్పట్టె. నా
శీర్షంబందలి వ్రాఁతకై మనములోఁ జింతించెదా భాస్కరా !

మ॥ హృదయస్పందన మెక్కుడైనయపు డాయింజక్షను ల్వేయుచో
ఒదవంగాఁగలదంట ప్రాణములకే యోజన్ మహోపద్రవం.
బది యోజించి ప్రసాదరావు మదిలో నద్దాని నట్లుంచి నా
హృదయస్పందము తగ్గకై సలిపె ముం దేమేమియో భాస్కరా

శా॥ భైషజ్యం బిడుచున్నవాఁడు. మఱి స్వల్పంబైన యింజక్షనుల్
భూషల్ చేయుచునున్నవాఁడు చెయికిన్. పోకాడ దింకద్ది. నా
వేషం బీగతినున్న. దేమియనుదున్ ? విశ్వాతిశాయి త్వదు
న్మేషద్వీక్షణ మించుకంత విడు నామీఁదన్ సదిన్ భాస్కరా !

ఉ॥ ఈవిధ మాత్మవంచన మొకింతయు లేక ప్రసాదరావు నన్
గావ నొనర్చుచుండఁడొకో గట్టిప్రయత్న ? మింకేల దీనిదా
చేవ నశింపకుండవలె ? చేకురఁగావలె నిన్నివిఘ్నముల్ ?
దైవబలప్రవృత్తమె యిదంగద. మేటికి శంక ? భాస్కరా ! ౧౭

ఉ॥ దైవము నేనుగాదు. మఱి స్థాణుజనార్దనముఖ్య ముఖ్యదే
వావళి యుండియున్నదని యజ్ఞము చెప్పకు. నిద్రలేచి నే
నావల కేగుదేరఁగనె యత్నులలోఁబడు దేవుఁ డీవె. ఏ
దేవులుఁ గానరారు ప్రియతించినయేనియు నాకు భాస్కరా !

ఉ॥ స్థాణుజనార్దనప్రముఖ తత్తదభిఖ్యలె వారివారి వి
న్నాణముఁ జాటుచున్నయవి నాపద మీగతినుండ వారి మా
గాణముగూర్చియేగు టతికష్టముగావున దేవుఁడన్న దృ
క్కోణములన్ సదా పడెడి కోణునితండ్రివి నీవె భాస్కరా !

ఉ॥ అల్పులఁ జూడనేను. మహదాశ్రయమందె వసించువాఁడ. ము
వ్వేల్పులయిక్కవంచు నిను వేడుచునుండినవాఁడ. నాస్థితిన్
తెల్పుము నీవె వారలకు. తెల్పుదొ తెల్పకయుందొ మామకా
నల్పపదామయంబునకు హర్తవు కావలె నీవె భాస్కరా! ౧౮౨

ఉ॥ చిన్నలె యా త్రిమూర్తులన? సృష్టియు రక్ష లయంబె చేయువా
రన్నను సృష్టియున్ లయము నక్కఱలే. దిఁక రక్షసేఁత కా
వెన్నని వేఁడఁబోవ నల వెన్నుని కన్నె భవత్స్వరూప. మా
కన్న ప్రసన్నమైనఁగద కాచెడి నాతఁడు నన్ను భాస్కరా! ౧౮౩

ఉ॥ అల్ల త్రిమూర్తులున్ లలిఁ ద్వదాశ్రయమందె వసించుచున్న వా.
రొల్ల నిఁకం దదాశ్రితుల యొద్దకె పోయి సమాశ్రయింపఁగన్.
త్వ ల్లలితాకృతిన్ మదిని దద్దయుఁ జేర్చి సమాశ్రయించెదన్.
తెల్లము. నాదు పాదరుజ తీర్పకతప్పదు నీకు భాస్కరా!

చ॥ ఇఁక నొక నేన యొప్పు భవదీక్షణగోచరుఁ డౌటలేదు. పా
వకముఖ పంచభూతములు భప్రిభు భౌమ బుధేజ్య శుక్ర మా
మకసుత ఋక్షముల్ నయనమార్గమునం బడుచుండునంచు వే
ఱొకనుడి యాడెదేని విను ముత్తరమున్ వచియింతు భాస్కరా!

శా॥ భాగ్యంబాదిగఁ దత్తదర్థములనే భక్తాళికిం బ్రీతి నీ
యోగ్యుల్వారు. మదీప్స్యమానమును నం దొక్కండు నీ లేఁడు. నే
రుగ్యుక్తుండ. అనామయార్థిని. తదారోగ్యంబు నీద్రవ్య. మా
రోగ్యం భాస్కరయన్ బుధోక్తి మనదే రూఢంబుగా భాస్కరా!

శా॥ ఇట్లారోగ్యదుఁడన్న ఖ్యాతి భువి నీకే కల్గియుండంగ నిం
కెట్లర్థింతుఁ ద్రిమూర్తులన్ మఱియుఁ జంద్రేంద్రాదులన్ దీనతన్?
పోట్లాడన్ గమకింతె కాని గదముం బోకార్పఁగం జూడ వె
ప్పట్లన్. నా గ్రహచారమా యిది? ఇఁకం బ్రారబ్ధమా భాస్కరా!

మ॥ గ్రహనాథుండవు నీవె యౌదు. కనుకం గావింపఁగా లేవె ని
గ్రహమున్? తద్గ్రహచారముం గుదురుపంగా లేవె? అత్యంతదు
స్సహమైయుండెడి నాదు పాదరుజ యీవచ్ఛేషమున్ లేక యే
వహిం నాశిల్లునో యావహిన్ సలిపి ప్రోవన్ లేవె? యో భాస్కరా?

ఉ॥ సప్తమమైన మేషమునఁ జంద్రయుతుండయి యుండె రాహువుఁ. వి
ప్తాప్తము తన్మహాదశయె. ఆదశయాదిని గల్గె విత్తసం
ప్రాప్తి గయాప్రయాగగమనాదిశుభంబులు. కాని దీర్ఘసం
సుప్తిని జెందెఁ దొంటిసతి. శోకము చిత్తముఁ జెందె భాస్కరా!

చం॥ స్థితుఁడు కళత్రమం దతఁడు. చేసెను జేయఁగఁదగ్గ కార్యముల్
ద్రుతముగ వెండి పెండిలియుఁ దోడనె పెండిలియాడఁబడ్డ యా
పతిరతయందు సంతతియుఁ బుటవలంతియుఁ గూర్చెఁ గాని యా
స్థితి స్వదశావసానమునఁ జేకురఁ జేసె నదేమొ భాస్కరా! ౧౯౦

ఉ॥ నిర్దయుఁడై విధుంతుదుఁడు నిన్ను గ్రసించుచునుండుఁగాన నా
మూర్ధమువా టటుంచుము. చతుర్థనిజాలయవర్తియయ్యు సౌ
హార్దముఁ జూపఁడయ్యె భవదాత్మజుఁడౌ నసితుండు. వాని యం
తర్దశయే మదార్థికమునన్ విషమించె నొకింత భాస్కరా! ౧౯౧

మ॥ అలరాహుండు కళత్రవర్తియగుటన్ స్వాంతర్దశావేళలో
సలిపెం దాను గళత్రమారణ. మిఁకేసంతాపముం గూడఁదా
కలిగింపం. డటుపైఁ ద్రిషష్ఠపతియై కన్యన్ వ్యయంబందె వ
ర్తిలియున్ గీష్పతి మేలె చేసిచనె. తద్ధీఁజూడు మో భాస్కరా!

ఉ॥ వచ్చె భవత్సుతుండు నటుపైని. సుతాధిపుఁడౌటఁ జేసి తా
నిచ్చె సుతున్. నుతింపవలె నిందుల కాతని. కాని యెంతయున్
హెచ్చు మదార్థికంబునకు నించుక మాంద్యము తెచ్చిపెట్టెఁ బో
ఇచ్చపడెన్ స్వమాంద్యమునె యెల్లెడ నుంచ నతండు భాస్కరా!

మ॥ అదియే మాంద్య మిఁకింత హెచ్చినది సౌమ్యాంతర్దశన్. తద్బుధుం
డదయుం డయ్యెను భాగ్యనాథుఁడయి రాజ్యంబందు విత్తేశుతో
డాదవన్ వర్తిలికూడ. లాభపతి పీవున్నాఁడ వచ్చోట సం
పద నిప్పింపఁగ లేకపోతి హితుచే. భావ్యంబొకో భాస్కరా!

మ॥ ధనలాభేశులతోడ రాజ్యగతుఁడౌ తత్సౌమ్యుఁడే యంతగా
ధనముం గూర్పకయుండఁ గేతువె యిఁకం దాఁ గూర్చువాఁ. డాతఁడు
న్దనుభావస్థుఁడు. దానఁ జేసి తనువే తద్దృష్టులన్ మున్ బడెన్.
తనుసౌఖ్యంబు హరించె. వేఁకిమొలకన్ స్థాపించెఁబో భాస్కరా!

శా॥ ఆక్రూరుం డదొ చేసినాఁడు. చనినాఁ. డామీఁద నాయాతుఁడా
శుక్రుండే పడఁదోసెఁ బూర్తిగ ననుం జూ. భార్గవుండాట జా
తక్రోధుండయి యుండఁబోలు నిటులం దా. అష్టమాధీశుఁడా
ఈక్రవ్యాఘ్రరుఁ డింతకెక్కుడుశుభం బీనేర్చునే భాస్కరా! ౧౯౬

ఉ॥ శుక్రున కష్టమాధిపత జ్యోతిరభిజ్ఞులు కాదు దోషమం.
దేక్రమమన్యె దోషి యిఁక? ఏఁగవిఁ దాఁగవియా యటంచు నక్ర
సక్రుధుఁడై కనంగనగు. సాగ్రహ మాగ్రహ మాచరించు నీ
అక్రమ మాఁపఁజాలవొకొ యై గ్రహరాజవుకూడ భాస్కరా!

చం॥ ఎవరు స్వజాతిపట్ల వహియిం త్రభిమానము. గాన నల్లె తా
కవి కవికిన్ సహాయపడఁగాఁ దగియుండ నిటుల్ రచించెఁ గా
కవిత నితండు. కాకవియుఁ గాంచు స్వజాతిని బ్రీతితోడ. ఈ
అవని స్వజాతివైరు లొక యాభవకంబులెకాదె భాస్కరా! ౧౯౮

చం॥ ద్విజులకు జాతివైరమది తీఱక వర్తిలుచుండు నెంతయున్.
స్వజనమునాక యొారుపులు స్వాంతమునందున లేక యొండొరుల్
విజితులఁజేయుపొంటెఁ గల వేరము పెంచుచునుండు. కాన నీ
ద్విజుఁడు ద్విజుండనైన నను ద్వేషమునం గనఁబోలు భాస్కరా!

మ॥ తనుభావేశ్వరుఁడౌచు లాభమున నే తానుండుచున్ నాకుఁ ద
త్తను సౌఖ్యాదికలాభ మీక తనువే తార్మారు గావించెడిన్.
తనుజాతాంతరలాభకృత్త్వ మొకమేల్ తప్పన్ విచారింప నీ
తనికావించిన వేఱుమేలు గలదే తథ్యంబుగా భాస్కరా! ౨౦౦

ఉ॥ కాలికి నొప్పిగూర్చె. అది కాల్కడలింపకయుంచనేర్చె. సు
శీలవిధంబు మార్చె. జ్వరశేషము వీడనిలా గొనర్చె. పా
పాలకు నెల్ల భైరవుఁడు భార్గవుఁడన్నను. అట్టి క్రూరుఁ డా
మేలొ శుభగ్రహంబుగను నెంచెడి జ్యోతిషికాళి భాస్కరా!

మ॥ స్వదశారంభమునుండి యీతఁ డిటులే సౌఖ్యంబు వోకార్చి క
ష్టదశల్ తారుచుచున్నవాఁడు. గడచెన్ సంవత్సరద్వంద్వ మా
కుదశన్. వత్సర మింకనున్నయదియున్. కోఱుండు త్వత్సూనుఁడే
విదశానాథుఁడు ప్రస్తుతంబు. శుభమున్ వేకూర్చవే భాస్కరా!

చం॥ గ్రహపతివోలె నీమనుజుడి కాదనఁడాతఁడు. తండ్రి వింక. తా
నహితము యోగకారుఁడుగ శాస్త్రవిదీరితుఁ డట్లుగాన నా
కు హితము సేయుపొంటె ననుకూలము కాలము. వేగఁ బాదరు
గ్రహితుని జేయుమంచుఁ గృప గట్టిగఁ బట్టికిఁ జెప్పు భాస్కరా!

ఉ॥ గ్రుడ్డిదిగ్గైనయొద్దు ననికోయనిచేనునఁ బడ్డరీతి నీ
గ్రుడ్డియు నేగుచుండె. ననుఁ గుందఁగఁ జేయుచునుండె. కాన మా
జోడ్డి మదీయపాదరుజ యోజ నశింపఁగఁ జేయుమయ్య నీ
బిడ్డకుఁ జెప్పి యీ విదశ. ప్రేముడిఁ జూపఁగదయ్య భాస్కరా!

మ॥ పగవాఁడైనను నీదుక్షేత్రమగు నా పంచాస్యమందేకదా
నగముంజచ్చివసించుచుండెఁ గవి తా. సంబోధ్యమానుండుగా
మొగమీయంగలఁ డప్డెనీకు. కనుకన్ బోధించి యెట్లేని నీ
పిఁగ నన్నేఁచకయుండఁ జేయఁగదవే యేమ్రొక్కెదన్ భాస్కరా!

మ॥ మునుపే ముక్కిడి పైని దగ్గుపడిసెమ్ముం గల్గెనన్నట్లు నా
ఘనపద్వ్యాధికిఁదోడు ప్రస్తుతమునం గల్గెన్ శిరోవ్యాధి. నె
మ్మనమున్ నీపయిఁ జేర్చి సంతతమునుం బద్యంబులం జెప్పు చీ
పెనువ్యాధిం గొనితెచ్చుకొంటి నెపుడుం బీడింప నన్ భాస్కరా!

ఉ॥ అర్ధమ రేయియైనను రవంతయు నూఱటఁ జెంద దింతయున్
నిద్దురపట్టనీదు మది. నిద్ర యొకించుక పట్టినం గలన్
పద్దెములన్ రచించుపని మానదు. వేసర దించుకేని. నా
హృద్దశ యిట్టులున్నయది. ఏమగునో యిఁక దీన భాస్కరా! ౧౦౭

ఉ॥ పంచదశాబ్దమందె ననుఁ బట్టెఁ గవిత్వపుభూత. మెంతయున్
సంచలనంబుగూరిచె మనంబున. కార్యులు మెచ్చునట్లు వ్రా
యించెను బెద్దగ్రంథములె. ఎన్నఁడెఱుంగ శిరోభరంబు. ని
న్నించిరచించుపద్యముల నిట్లుఘటిల్లె నదేమొ భాస్కరా! ౧౦౮

శా॥ తానంబుం బొనరించుపట్ల మఱి సంధ్యావందనప్రక్రియన్
బోనంబుం దినువేళఁ బండుకొనినప్డున్ శౌచవిధ్యాదులన్
దానన్ దీన ననంగనేల యెపుడుం ద్వత్పద్యసంధానమే
ధ్యానంబైనది నాకు. ఏమియగునో తర్వాత నో భాస్కరా! ౧౦౯

మ॥ అకటా! ఈగతి సర్వకాలముల సర్వావస్థలంగూడఁ దా
వకమా ధ్యానము చేయుచుండినను మత్పాదస్థమా వ్యాధి యిం
చుకయుం దక్కవసేయ వేమనుదు? నాశోకంబుఁ జల్లార్ప. నీ
వికృతవ్యాధి యిఁకెంతకాల మిటు నన్ వేఁచన్ వలెన్ భాస్కరా!

చం॥ పవలును రేయి నీపయిని పద్యములల్లుచు నేను నాదు స
త్కవితను వ్యర్థపుచ్చదనుగాక, సదా యిటు స్తూయమాను నీ
రవిత నపార్థమయ్యెడిని. రక్షణసేయక యుంటివేని నీ
వవుదువో కావో ధూతఋణుఁ డయ్యది యోజనసేయు భాస్కరా!

మ॥ రవియుం గాంచని యబ్ధిపర్వతగుహారణ్యాదులంగూడఁ దా
కవి గాంచంగలఁడన్ జనశ్రుతి భవత్కర్ణప్రవిష్టంబుగా
కవిలంబంబుగ నాదు పాదరుజ నీ వంతంబునొందింపవే
వివరింతుం ద్వదదఃప్రవృత్తి యచటన్ వేర్వేఱుగా భాస్కరా! ౨౧౨

మ॥ కవితారూపముగా ననుక్షణమునుం గావించుచున్నాఁడ నే
భవదీయంబగు ధ్యాన. మైనయవియుం బద్యంబు లిన్నాటిపై.
దవులంద్రోయవు నాదుపాదరుజ. నీదాక్షిణ్యమేమందు? ఇ
య్యవియే యానొకా ధ్యాయమానకరణీయప్రక్రియల్ భాస్కరా!

మ॥ ఇది తత్కార్యము కాకవచ్చినది కానీ నేను ప్రార్థింపఁగన్
హృదయంబందున ధ్యాయమానులగుచో నేదేవతల్ ధ్యాతృకా
మదుఘుల్గారు తలంప ? కష్టములఁదార్మన్నించి పోకార్ప ? రా
పదలం బాపెడివాఁడె దేవుఁడును సంప్రార్థ్యుండునున్ భాస్కరా!

చం॥ అభయకరం బొసంగుమని యర్థనఁజేయుచునున్న నాపయిన్
రభసమునన్ సహస్రకరరాజి నిగుడ్చెదు. మాడ్చెదే? మహా
ప్రభువని యాచ్నచేసితిని భ్రాంతి. కటా! ఇటులౌటెఱుంగ. నీ
ప్రభ వెలిగింప కస్మదురుపద్రుజ మాన్పు మిఁకేని భాస్కరా! ౨౧౫

ఉ॥ ప్రార్థితుఁడైన సత్ప్రభువు ప్రాజ్ఞులఁ జేర్మి బహూకరించు. అ
భ్యర్థితుఁడై సదర్థి వెస నర్థుల కర్థము లిచ్చిపుచ్చు. సం
వర్థితుఁ డొందు దేహియనువానికి నాస్తియనండు. నీవె నా
ప్రార్థన వ్యర్థపుచ్చుటకుఁ బాల్పడినాఁడవు నేఁడు భాస్కరా! ౨౧౬

ఉ॥ ఆరయ దేవవైద్యులు త్వదాత్మజులేకద యాశ్వినేయు. ల
వ్వారలు నాదుపాదరుజఁ బాపఁగలారలు కానఁ బంపు మ
వ్వారల నీవు. మున్ జ్యవను వార్ధకమూడిచి కన్నులిచ్చియున్
మారశరీరుఁ బుష్పసుకుమారు నొనర్పరె వారు భాస్కరా! ౨౧౭

ఉ॥ కం టిటువంటి యజ్ఞభు గఖర్వభిషక్కుల రోగధక్కులన్.
కంటివి శిష్టదుష్టులను గాచఁగ నేచఁగ దక్షుఁడౌ యమున్.
కంటివి దుస్థసుస్థుఁడయి కాల్చను దేల్చను శక్తుఁడౌ శనిన్.
కంటి జగత్పవిత్రధుని. కంటి ననుం గడగంట భాస్కరా! ౨౧౮

ఉ॥ అంత జగన్నియంతలు కృతాంతపురోగము లాత్మజుల్. రమా
కాంతకు సంతతంబు నిలుగట్టెడి పద్మిని యింతి. ఇంత శ్రీ
మంతము నీకుటుంబ మణుమాత్రము భక్తజనాళిపైఁ గృపా
వంతముగాక పోవుటకె వంతపడన్ వలెఁగాదె భాస్కరా! ౨౧౯

ఉ॥ కర్ణుఁడునున్ భవత్సుతుఁడెకా! సుతు నీగి పితన్ భజింప ను
త్తీర్ణుఁడనౌచునుంటిని నదీనిభ పద్రుజనుండి. మానుషా
కీర్ణముగాని త్యాగమున ఖేచరులెల్లను దద్వితీర్ణమున్
పూర్ణముగా భుజించుటకెపో. ఇఁక దేనికిఁగారు భాస్కరా! ౨౨౦

చం॥ అకట! దధీచి వేలుపుల కస్థు లొసంగఁడె? చర్మసన్నిభ
స్వకవచకుండలంబులను శక్రున కీయఁడె కర్ణుఁ? డింక జం
కక శిబి కోసియీఁడె మెయికండలు బోయకు? ఎంచిచూడ నిం
చుకది యనామయం. బొసఁగఁజూడవు దానినె నీవు భాస్కరా!

ఉ॥ ఆత్మజు నర్జునున్ మనుప తెమ్మరవేషము దాల్చి వజ్రి నీ
ఆత్మజుఁడైన కర్ణునకు నాయువుపట్టగు వర్మముం గఠో
రాత్మకుఁడై హరించె. బలి నట్టులె చక్రియు మోసగించె. శు
ద్ధాత్ములు దేవతల్. మఱి తదర్థ మదేమొ యెఱుంగ భాస్కరా!

చం॥ తనపగవానిఁ జంపుటకుఁ దగ్గ సుసాధన మబ్బునంచునే
అనుకొనేఁగాని యింద్రుఁడు మహర్షి బలాత్కృతిఁ జచ్చిపోకయున్
మనమునఁ గుందఁడయ్యె నణుమాత్రి. మెవం డెటులైన స్వీయపున్
భను లగుటే ప్రధానము సుపర్వుల. కేమననౌను భాస్కరా! ౨౨౩

శా॥ కాళ్లం దీఁపు బలంబు లేమియె సదా కారించెడిన్ నన్నుఁ. ఎ
న్నాళ్లో వైనది యివ్వియేరుపడియున్. ధర్మప్రచారార్థమై
ఊళ్ళున్ వీళ్లు చరించుచుండెడిది నాయుద్యోగ. మట్లాటచే
కుళ్ళుఁజేయు కనామయంబు సరవిం గూర్పంగదే భాస్కరా! ౧౧౮

శా॥ కర్మభ్రష్టులు దుష్టశాసనములం గల్పించుచున్నార. లా
కర్మం బాఁగి స్వధర్మమున్ నిలుపనా కాలంబుచూ యిద్ది. శ్రీ
ధర్మాచార్యుల యాజ్ఞ బైల్వెడలె విద్వచ్ఛ్రేణి యద్దానికై.
కూర్మింబై గృహకూపమందు మను నా కుందార్పవే భాస్కరా!

చం॥ ఇరువదియాఱువత్సరము లే నొకపత్రిక సప్పచున్ నిరం
తరకృషి సేసియుంటిఁగద ధర్మముఁ గూర్చియె. అట్టిధర్మమే
దురితులొ సంస్కరింతుమని దూఁకులు పెట్టెడిచోఁ బ్రతిక్రియన్
జరుపఁగఁజాలునంత బలసంపద యీయకపోతి భాస్కరా! ౧౧౯

శా॥ విద్వత్సంఘ ముపన్యసించునవి వెన్వెంటన్ రఘీన్ వ్రాసి య
స్మద్వైదుష్య మొకింతఁ జేర్చి యుచటన్ మాసంబుమాసంబుఁ ద
ద్విద్వద్వ్యాసము లెల్లదేశములలో విఖ్యాతముల్సేయుచున్
పద్వైకల్యముతోడ నుండుమనుచున్ బాధించెదే భాస్కరా!

మ॥ గురుఁడౌ పండిత రామకృష్ణచయనుల్ కొల్పింబువ్వటుల్ సన్మనో
హరుఁడౌ వేంకటరామశాస్త్రి మొదలౌ నాయాయి విద్వాంసు లం
దఱితో నేనును దేశదేశములలో ధర్మప్రచారంబులన్
జరుపన్ రానటు కాలితీఁపొక డిటుల్ సంధించెదే భాస్కరా!

శా॥ రుగ్బాధాకలితప్రతీకయు నిదం లోకోపకారిప్రజా
రోగ్యశ్రీదము గాని తావక బృహద్భాషంబు భాగ్యంబు కిం
భోగ్యం బుర్విని గంటకామృతఫలాపూర్ణామ్రముంబోలె. ఆ
రోగ్యం భాస్కరయన్న వాక్యము వృథాయోధంబుగా భాస్కరా!

శా॥ కాళ్ళం బడ్డది పా. మిఁకం గఱవకే కాల్జర్ప దోక్కింతయున్.
గోళ్ళం జిమ్మెడిదాని నెందులకుఁగా గొడ్డండ్రిచేఁ జిమ్మె? దే
రోళ్ళన్ రోకళులం ద్వదీయమగుపే ఖ్యాళ్యాళ్ళఁ బాడింతు. నా
కాళ్ళం గీళ్ళఁ గుదుర్పు మేటి కిటులం గైలాటముల్ భాస్కరా!

శా॥ ఇచ్చోఁ గుండెదడం గుదిర్చి మఱి మూఠింజక్షుతు ల్పాగ చూ
సచ్చిత్తుండు ప్రసాదరావు. లవముఁ జాఘామయుం బాఁగ. దే
నెచ్చో నేగుదు? ఏమిసేయుదు? కటా! ఎవ్వా రికన్ దిక్కు? నీ
హెచ్చెల్లం దెలియంగవచ్చినదిలే యీనాఁటికిన్ భాస్కరా!

చం॥ ప్రతినయొనర్చె నాదు పదబాధను మాన్పిపుత్తునంచు సు
ప్రతుఁడు ప్రసాదరావు. తన వైద్యత కించుక త్వత్ప్రసాదమున్
జతయయియుండ భాస్కరుని సన్నుతిసేయుచు నొక్క పద్యపున్
శతకము వ్రాయుమంచుఁ బెలుచం బురికొల్పెను నన్ను భాస్కరా!

ఉ॥ నమ్మఁగలేకపోతి నిను. నామది త్వాదృశదేవతాసమూ
హమ్మెటువంటిదైనది యథార్థ మెఱింగియుఁ దత్ప్రణీతవా
క్యమ్ములన భ్రాంతమై మరల నందుఁ బ్రవిష్ట. మిఁకద్ది యెన్నిప
ద్యమ్ములనల్లునో. శతకమయ్యె మఱొక్కటియయ్యె భాస్కరా!

చ॥ ముఁగిసెఁ బ్రసాదరావుకని ముష్కముమీఁదికి నెత్తె బల్మిఁ ద
ద్రుగతిశయమ్ము. నీరుదిగి తొల్లిటికంటె నొకింత భారమై
అగుపడుచుంటఁ జెప్పటయు నయ్యది హేతువుకాదు కాలిదా
తెగులునకంచుఁ బల్కె మును. తెల్పనిటిప్పు డతండు భాస్కరా!

ఉ॥ బుడ్డను నమ్మ యేటఁబడు పోల్కి విశాఖపురింగరంబు పే
ర్పడ్డది యాసుపత్రి. అటఁ బాలునురొట్టెయు వారెయిచ్చి యీ
బుడ్డనుగోసి నీర్దిగిచిపుత్తురనన్ మఱి. అద్ది గుండెపై
పెడ్డను గొట్టినట్టులయి భీతిలితిం జన నందు భాస్కరా! ౨౩౫

ఉ॥ భీతిలి యింటికిం జనితిఁ. పెండ్లము బిడ్డలఁ జూచుకొంటి. నా
వ్రాఁతకుఁ గుంది యందుఁ బదివాసరముల్ వసియించి వెండియున్
భూతముచాడ్పునం బయికిఁబొంగిన వేఁడిమి నాఁపివేయ నే
చేఁతయుఁ జేయలేక కడు క్షీణబలుండను నైతి భాస్కరా! ౨౩౬

ఉ॥ ఈగతి లేవలేకయును నింతిని బిల్లలఁ దోడికొంచు నే
నేగితి నర్సురాట్పురికి. ఇంతటి క్షీణబలుండ నండ మే
లాగునఁ జీలిపించెదని లావుభయంపడు బంధుసంచయం
బాఁగి ప్రవిష్టుఁడైతిఁ దుద కాంగ్లభిషగ్వరశాల భాస్కరా!

మ॥ ఉరికంబంబున నిల్పి వేదికపయి వధ్యుం డట్లు నే నమ్మోర్ధ
కలశుంగత్తుల యాపరేషను కదిం గాల్వేట్టుడుర్ వచ్చి ర
ష్టిరువు ర్డాక్టరు. లిచ్చిరంత స్మృతియో నేమందో తత్సత్రచే
ఎఱుఁగన్ రాకెది నిద్రపట్టినటు లయ్యెన్ నా కహో భాస్కరా!

ఉ॥ కోయఁగ నా ప్రతీకమును గోసి ప్రమాదము లేక కొంతయున్
తీయఁగ నైన నీరమును దీసి స్వకీయపు నేర్పు కల్మినై
చేయఁగనున్న దంతయును జేసి క్రమంబుగ వార లావలన్
పోయిరి తెల్వి లేనినను భూశయనంబునఁ జేర్చి భాస్కరా! ౨౩౯

ఉ॥ భూశయనంబునన్ గడియ పొద్దు చలింపక యున్న నాదుపై
ఆశ దొలంగెఁ జుట్టలకు. హాయనుచుండిరి. గాని యింతలో
క్లేశములొందు వార లిల లేరని కన్నులు విప్పి చూచితిన్.
దేశము గొడ్డువోవదొకొ నే ధృతజీవుఁడనైన భాస్కరా! ౨౪౦

శా॥ ఈ యారోగ్యవిహీనతం గుడుచువారెవ్వారు ? దారిద్ర్యమున్
మోయంగాఁగలవారలెవ్వ ? రిడిమెంబో నాకుఁ దద్బ్రహ్మ దీ
ర్ఘాయుష్యంబు. ననర్థితుం డతఁడు తా. ఆరోగ్యముం గూర్చి యెం
తో యభ్యర్థితుఁడీ. వటయ్యు నిడ వోహో దాని నో భాస్కరా!

ఉ॥ ఆవిధి ధాత యిచ్చిన చిరాయువు గల్గుటఁ జేసి యెంతయున్
చేవ దొలంగియుండియును జీవముఁ బాయను నేను. వెండి భి
న్నావయవంపుఁ జర్మమది యల్లుకొనెన్ దివసాష్టకంబులో.
పోవఁగ నయ్యెఁ దద్వికృతి. పూర్వపుటాకృతి వచ్చె భాస్కరా!

మ॥ చనితిం గాల్నడతోడఁ బంచదశ ఘస్రంబందునన్ బాగు చే
సిన యా డాక్టరునింటి. కాయన కడున్ శిష్టుం. డసిస్టాంటు స
ద్జ్ఞను. మధ్వావని దేవవంశజుఁడు. పేరన్ మాధవాచార్యుఁ. డా
ఘును కారుణ్యము కల్మి నింతటొ రగా గట్టెక్కితిన్ భాస్కరా!

ఉ॥ ఆవిషయంపులోపమది యంతయుఁ దీఱెను గాని కాలితేఁ
పావిధిగానె యున్నయది. అందగ నీరమె మూలమైనచో
పోవుచునుండె నట్టెయది. పోవదు కావున నుష్ణమూలమం
చేవియొ మందు లీఁగడఁగె నింకను డాక్టరు నాకు భాస్కరా!

శా॥ ఎన్నాళ్లుండుదు మందుదించు నొకచో ? ఏఁ భాగ్యవంతుండనా ?
ఎన్నం బుట్టుదరిద్రుఁడన్. శిరముపై నెంతేని భారం బొకం
డున్నట్లుండను. పత్రికన్ నడపు టాయున్నట్టి భారంబు. దా
ని న్నే నాఁపను శక్యమైనవఱకున్ నేఁపుంబుగా భాస్కరా! ౧౮౫

ఉ॥ మందుల మాత్రలుం గరము మానక మానసమందు రోఁత పు
ట్టెం దుద. కొన్ని మందులో యిడన్ భిషగాఘ, మనామయంబు పే
ర్మిం దయసేయు దీవనుచు మిక్కిలియాశను నిన్నుఁగూర్చి నే
వందలపద్యముల్ రమణ వ్రాసితి. రోసితి లోన భాస్కరా! ౧౮౬

ఉ॥ ప్రాకృతకర్మ మాఁగఁగల ప్రౌఢిమ వేల్పులయందు లేదు. స
మ్యక్కృతమైన యౌషధములందును లేదు తలంప. మాయచే
ధిక్కృతులౌచు భూజనులు దీనినో దానినో మొక్కి రాళ్ళకున్
మ్రొక్కి వ్రియప్రయాసలను బొందుచునుందురి వృథాగ భాస్కరా!

చం॥ అశుభ మొసంగుచుండెనని యూరయకుండనె శుక్రుఁ దిట్టితిన్.
ప్రశమితబాధుఁ జేయుఁగదె భాస్కర! నన్నని దీనతన్ భవ
ద్వశము ననేకధా పొగడి యైతిని వ్యర్థుఁడ. నాని కర్మమే
కుశలము దేనికిన్. పరులకున్ ముడివెట్టుట భ్రాంతి భాస్కరా!

చం॥ కనుక శుభాశుభంబయిన కర్మ మవశ్యము ప్రాణికోటిచే
అనుభవితవ్య. మయ్యది యథార్థము. దీని నెఱింగియుండియున్
మన మతిచంచలంబగుట మార్గముదప్పితి. నీదుసంస్తుతుల్
పొనరిచియుం బొనర్చి విఫలుండనె యైతిని నేను భాస్కరా! ౧౮౯

శా॥ భోగింపన్ వలె నాశమొందవలె నెప్డుంగూడఁ బ్రారబ్ధ. మే
ఆగం బెవ్వరికేను జేసితినొము న్నద్దానికిన్ మాఱు ప
ద్రోగం బిట్లు కలంచుచున్నయది. ఆరోగ్యంబు తద్దుష్క్రియా
యోగంబుండినదాఁక గల్గ. దది యెప్డో నాకిఁకన్ భాస్కరా!

ఉ॥ అక్కట ! న్యాయనిష్ఠురము లాడితి నిన్ను గుఱించి. చేసితిన్
వ్యక్కృతి. ఆమయార్దితుఁడనై యిటులంటి. క్షమింపుమంటి. పై
మ్రొక్కుచునుంటి. అన్యులకు మ్రొక్కిన మ్రొక్కకయున్న నీకునే
మ్రొక్కక తప్పు. దన్వహము మ్రొక్కనె సంధ్యలయందు భాస్కరా!

శా॥ సంధ్యావందనమద్ది మామకనమస్కారంబు గాదందువే
సంధ్యాదేవత త్వత్స్వరూపిణియె. చిచ్ఛక్తిం ద్వదాకారఁ ద
త్సంధ్యన్ వార్వమి శూద్రుఁడై శతజనుశ్ఛంచాలుఁడౌ బ్రాహ్మణుం.
డాంధ్యంబూని త్యజించుచుండెనతఁడి ప్డాకర్మముల్ భాస్కరా!

ఉ॥ కావునఁ గష్టముల్ సుఖముఁ గర్మఫలంబులె యైనను ద్విజుల్
తావకసేవ సేయుటది తప్పదు. నేను ద్విజుండ. శాస్త్రపుల్
త్రోవఁ ద్యజింప నక్షముఁడ. తొట్రిలకుండఁ దదధ్వమందునన్
పోవఁగ లేమికిన్ మదిని బొక్కుచునుండెడివాఁడ భాస్కరా! ౨౫౩

ఉ॥ స్వప్రతిభానుసారముగ శాస్త్రవిధిం ద్యజియించి వర్తిలన్
భూప్రజ కున్నె సిద్ధి? మఱి పొందునె సద్గతులన్? సుఖించునే?
విప్రుఁడు గూడ నేలొ కలివిస్తృతి నియ్యెడఁ గామకారతన్
సుప్రథితత్వముం బొరయఁ జూచుచునుండినవాఁడు భాస్కరా! ౨౫౪

శా॥ కాలం గీల్కొను చచ్చుతీఁపు త్రిశరత్కాలానకుంగూడఁ బా
మూలచ్ఛేదము గామిఁ జేయవలసెంబో కర్మవాదంబు లి.
ట్లోలిం జాల శమించె నయ్యదియు. ఆ యుద్యంతమస్తంయమన్
మేలౌ వేదపుముక్కచిక్కినది. మేల్! మేలింకనౌ భాస్కరా! ౨౫౫

మ॥ ఉదయాస్తాద్రులమీఁదనున్నయపు డాయుష్మాంశు ధ్యానించు కో
విదుఁడౌ బ్రాహ్మణుఁ డొందుసర్వశుభముల్ వేడ్కల్ పిసాళింపనం
చదిరా యాశ్రుతి చెప్పుచున్నయది. ఇం కాతీరె ధ్యానింతు. నా
పద మానిప్పటియట్లు. తక్కు తెగుళుల్ బాధింపవో భాస్కరా! ౨౫౬

మ॥ ఒకయారోగ్యమె యిత్తువీవనెడి యార్యోక్తిం గనుంగొంటిమున్.
సకలం భద్రమటంచు నీశ్రుతి యనుంగా! నీయుపస్థానమం
దిఁక మేలైన నహాన్యతేపరిభృతు లెన్నేనిన్ భవద్దీయమా
న కళారోగ్యచిరాయురాదికముల న్గాన్పించెడిన్ భాస్కరా! ౨౫౭

శా॥ ఆ క్రివ్యాద్గురుఁడబ్దపుండ్రియము నన్నర్థానఁ బ్రాణాన దుః
ఖాక్రాంతుంబొనరించినాఁడు. చనినాఁ డంతర్దశానాథుఁ డీ
వై క్రొల్కాలముగూడనైనయది. ప్డారోగ్యముల్ భాగ్యముల్
నీ క్రీగంటనుజూచుమాత్రఁ గలుగున్ లే నాకిఁకన్ భాస్కరా!

శా॥ ఆరోగ్యంబును గోలుపోయి యొకమూఁడబ్దంబులున్ నీస్తుతిన్
ప్రారంభించి యొకబ్దముం గడపఁగా నయ్యెన్. కృతాచారసం
స్కారుండైన పరాశరుం డనె "కలౌ సంవత్సరే" యంచు. నీ
కారుణ్యంబున రోగవర్జితుఁడ నేఁ గానే యిఁకన్ భాస్కరా! ౨౫౯

శా॥ నాయారోగ్యముఁగూర్చి నేను నిను దైన్యంబూని కొండాడుటల్
న్యాయంబౌ టటులుండ నాదు హితులున్ నన్ గూర్చి నీస్తోత్రముల్
చేయంబూనిరి. వారికోసమయినన్ శీఘ్రంబుగా నాయెడన్
నీయౌదార్యముఁజూపు. కాదు నిఁకనేన్ నీరోగుఁడన్ భాస్కరా!

ఉ॥ ధీయుతుఁడున్ బిషే యవనిదేవుఁడు సత్కవి యైన రామసు
బ్రాయుఁడు నస్మదర్థమయి రాఘవుమీఁద ననేకపద్యముల్
వ్రాయఁగడంగినాఁ. డతని వ్రాఁత లతండు ననేకథా వృథా
చేయఁడనామయంబునిడు. శ్రీయునుగూర్చెడి నాకు భాస్కరా!

చం॥ అతఁ డతిభక్తితోడఁ గవితాతిశయంబును జూపి జానకీ
పతిశతకంబునుం దనదు పట్టికి భార్యకు నాయు విచ్చి ప్రో
చుతమని వేంకటేశ్వరుని స్తోత్రముసేయుచు నింకనొక్కఁడౌ
శతకము వ్రాసినట్టి బుధసన్నుతుఁడున్నతుఁ డెన్న భాస్కరా!

శా॥ లో రంజిల్లిన నాపదల్ తొలఁచుఁ దా లోకాభిరాముండు త
చ్ఛ్రీరాముండు. సమస్తసంపదలునుం జేకూర్చు. లోకత్రయా
ధారుం డద్భవదూరుఁగూర్చి యసకృద్దండంబు లర్పించి పూ
ర్ణారోగ్యంబునుబొందు కాలమది యత్యాసన్నమో భాస్కరా! ౨౬౩

మ॥ ఘనుఁడౌ రాముఁడు రాఘవుండు. రఘువో కాకుత్స్థుఁ డాసత్కకు
త్స్థుని డిక్ష్వాకునృపాలు నన్వయము. తత్క్షోణీధవాగ్ర్యుండు నీ
మనుమండౌ మను నాత్మజాతుఁ. డిటులన్ త్వత్పుత్రికాజాని త్వ
జ్జననంబందె జనించె. కాఁడు పరుఁ డెంచన్ నీకుఁదా భాస్కరా!

శా॥ ఎన్నం ద్వత్ప్రియతాన్వవాయభవుఁడౌటే కాక రాముండు సా
క్షాన్నారాయణుఁ. డంబుజాసనమునం గ్రాలున్. భవన్మండలం
బు న్నిత్యంబు నలంకరించు. అతఁడే పో ధ్యేయుఁ డార్యాళి. కా
వెన్నన్ సన్నుతిసేయుచుంటి. నిడులే వే సౌఖ్యముల్ భాస్కరా!

ఉ॥ వేని యొడల్ హిరణ్మయము వేని మెడన్ మను హీరహారముల్
వేని శిరస్ఫ్రభాంసముల వెల్గుc గిరీటసుకుండలాంగదాల్
వేని కరంబులన్ సతము వీడకయుండెడు శంఖచక్రముల్
వాని కనామయంబునిడ వందనము ల్పొనరింతు భాస్కరా! ౧౬౬

శా॥ కాం డవ్వాండును యుష్మదస్మc దరయంగా. సూర్యనారాయణుం
డేడీ వాండు పరుండెన్యైన? అగు దీనే వాండు నవ్వాండె నీ.
వీ డెవ్వాండును గాండు నీకు రుజ మాయింపన్. కటాక్షించి నా
వాండే వీండని రోగశేషము శమింపంజేయవే భాస్కరా! ౧౬౭

చం॥ ప్రజలను బూర్వజన్మకృతపాపమె యేచెడి వ్యాధిరూపునన్.
ద్విజులకుc జేయు దానములు వేల్మి జపంబు సురార్చనంబు భే
షజములు దాని శాంతికగు సాధనముల్. భుజియించుచుంటి భే
షజము సురార్చనంబు తగ సల్పుచునుంటి స్తుతించి భాస్కరా!

మ॥ పరకో పీనము నిల్చియున్నయది నా పాదంబునన్ నొప్పి. ఉ
ద్ధురమై వేడియె పీడ దించుకయు. ఆదుర్వ్యాధియే మూల మీ
చరణవ్యాధికి. కాన నెట్లయినc దత్సంహారముం జేసి తేన్
సురుగుం బూర్తిగc గాలితీcపు. బలముం దో నబ్బెడిన్ భాస్కరా!

ఉ॥ దీనుcడ. సూను లర్భకులు. దిక్కుcక నెవ్వరు లేరు. ఉష్ణము
ష్ణీన ప్రశామ్య తేయనుట నిక్కము గాcగల. దట్లుగాన నె
ట్లైనియు వేcడివేల్పవగు నీవె సమస్తము చక్కగాcగ నా
మేనcగలట్టి వేcడిని శమింపcగcజేయcగనోను భాస్కరా! ౧౭౦

చ॥ ఒలసెను వేcడినుండి జిలయుం బ్రకృతంబు. భరింపcజాల నా
గులగుల. గోకలేక నునుగోళ్ళను దోళ్ళగుచుండె. రేcబవ
ళ్ళొలికెడి రక్త మంగములనుండి. శరీరము పుండ్లతోడ సం
కులమును నీరసంబు. కనుగొమ్మిటు నాదురవస్థ భాస్కరా! ౧౭౧

ఉ॥ ఈదురవస్థ నా యొకనికే యననేటికి? నాదు పత్నికిన్
గాదిలిబిడ్డ లందటికిc గల్గెను. కాని యొకండు చెప్పె మీ
బాద దొలంగు కాలమది ప్రాప్తము కావున నీవిధంబుగన్
మీcదికిcబొంగె రోగమని. మిక్కిలి సంతసమయ్యె భాస్కరా!

శా॥ మూడబ్దంబులనుండి నన్ గలఁచు పెన్వ్యాధంబు పోతంబులన్
కూర్చన్ నేఁడు సమాశ్రయించినది. ఆరువ్యాధియే వేఁడి. తా
పాడై పోవనె యద్ది పొంగినదిపో పామాకృతిం బైకి. నీ
వేఁడన్ సైఁపఁగలేక యీవల కిటుల్ వెళ్ళంగనా భాస్కరా!

మ॥ అల వడ్డించుచునున్న వాఁడు తనవాఁడై యుండ నేబంతిలో
పలఁగూర్చుండిన నేమితక్కువ? జగద్బంధుండవైనట్టి నీ
అలఘుప్రేమను మాపయిం గలుగ మాయారోగ్యభాగ్యంబు ల
గ్గలమే యయ్యెడిఁగాని యున్నె కొదవ నిక్కంబారయన్ భాస్కరా!

మ॥ కృప యుత్పన్నము కానియంతవఱకే కీర్తించియో కొల్చియో
ఉపచారంబులు చేయఁగావలయు. నిం కుత్పన్న సౌహార్దులై
నవయిం గైతవ మాకచారికము. కానన్ సుప్రసన్నాత్మ నీ
ఉపచారంబులు కట్టిపెట్టుదును నే నుచ్చైఃకరా! భాస్కరా! ౧౭౫

ఉ॥ మిత్రుఁ డటంచు నిన్ శ్రుతియె మిక్కిలి పేర్కొనుచుండఁగాన స
ర్వత్ర స్వమిత్రభావమును వారక చూపవె చూపుచుందు. వే
స్తోత్రముతోడి యక్కఱయు నుంత కనంబడ. దందు రోగయు
గ్గాత్రునిపట్ల మిత్రుఁ డధికంబుగఁ జూపఁడె మైత్రి భాస్కరా! ౧౭౬

మ॥ అతి సర్వత్ర వివర్జయే త్తనెడి యయ్యార్యోక్తి పాటించి యీ
స్తుతి సంపూర్ణము సేయుచుంటి. ఇఁక నా సూనుత్రయం బేను నా
సతి నీయగ్గము. మత్కుటుంబమునకున్ సంరక్షకుం డీవె. క
ల్గుత మారోగ్యము తీఱుతన్ వ్యధలు. శ్రీలుం గూడుతన్ భాస్కరా!

గద్య॥ ఇది శ్రీమ జ్జగద్గురు గురుకరుణాకటాక్ష సంప్రాప్తోభయభాషా
పాండిత్య రసవత్కవిత్వనిధాన హారితసగోత్రోద్భవ
లక్ష్మీనారాయణ పేరమాంబికా గర్భశుక్తిముక్తా
యమాన విద్వత్సభావిష్కృతావధాన
విధాన జానపాటి పట్టాభిరామాభి
ధాన విలిఖితంబగు నారోగ్య
భాస్కరము.

చంద్రికా ముద్రాశాల – గుంటూరు.

శా॥ అస్మత్ప్రార్థననుండియో మఱి మదీయప్రార్థనం జేసియో
భస్మీభూతము సిక్కతీఁపు. కలిగెన్ భద్రంబు. కానీ జనుల్
సస్మేరాస్యులుగా నిఁ కేరుజయు నాసాన్నిధ్యముం జేరనీ
కస్మాజ్జీవితశేషమున్ నడుపుమయ్యా సూర్యనారాయణా!

ఆ॥ షష్టిపూర్తియయ్యె. సప్తతి యాయువం
టంతవఱకనామయుం బొసంగి
అప్పు సుతుల కొప్పఁ జెప్పకయుండ నీ
లోనఁ జేర్చుకొనవె లోకమిత్ర!

తప్పొప్పులపట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౨	౧౪	జాడకుండనే	జూడకుండనే
3	౨౦	చా అదుఁగాదె	చాఁటెడుఁగాదె
౬	౧౯	పట్టల	పట్టుల
౪	౫	దిన్నగ	జిన్నగ
౯	౬	వ్రాయఁగ	చెప్పఁగ
౧౦	౭	వడవడి	వడివడి
	౨౧	జంఘవే	జంఘమున్
౧౧	౨౦	గావి	గాని
౧౨	౨	నపెంతయు	నప్డెంతయు
	౧౧	దూరమేనియ	దూరమేనియు
	౨౪	లాగుడునకావల	లాగుడునకంటెను
౧౪	౨౫	యార్చినవాఁడు	యూర్చినవాఁడు
౧౫	౨౮	ప్రస్తావంబున	ప్రస్రావంబున
౨౧	౨	బిల్లేలన్	బిట్టేలన్
	౪	ననర్హుఁడన్	నశక్తుఁడన్
౨౨	౧౫	నద్దు	సద్దు
		పీఠికలో	
2	22	శేయస్కరము	శ్రేయస్కరము
4	11	మీకింతను	మీకింకను
5	12	పద్యపద్యమునం	పద్యమునం
7	2	నీఱగుచున్నది	నీరగుచున్నది
8	16	వాటిల	వాటిల్ల

— హుతాశనస్తుతి —

చం॥ అయినది భాస్కరస్తుతి. అనామయమిచ్చు నతం. డింక భవ
ద్దయ సముపార్జితవ్య. మది తద్ద ఘటించినంగాని నేను త్మో
పయి కరుదెంచు కార్యము శుభంబుగం దాంబరిపూర్తిం జెంద. దా
రయవలె నాస్తితిక వృజినరాజినిషూదన! శ్రీహుతాశనా! ౧

ఉ॥ ఏటికో తా సృజించె జగమీశ్వరుం డొక్కండనై వెలుంగకే.
ల్లేటికో బ్రహ్మ విష్ణువు మహేశ్వరుం డింద్రుండు సూర్యుం డగ్నినా
కోటికిదాంటు వేషము లకుంఠితశక్తిమెయిన్ ధరించె. ఈ
నాటకమంత వ్యర్థమని నామదిందోంచెడిగా హుతాశనా! ౨

ఉ॥ వేసెను బెక్కువేషములు వేడ్కమెయిన్ మును తానె. లీలనై
వేసిన వేషమిద్దియను వేత్తృతకుం బెడంబాసె నెన్క. ఆ
యాసపడం గడంగ నిపు డక్కట! ఎందుకువచ్చుఘోష? బల్
మోసముసంభవించె. పడె మోహసముద్రమునన్ హుతాశనా! 3

ఉ॥ ఒక్కండు సూత్రధారుండు మఱొక్కండు రాజు ప్రధాని యొక్కండై
చక్క నటింతురుగాక. ఇది సాంఘిక నాటకమం చెఱింగి తై
తక్కయటంచుం దక్కొరులం దారె నటింపంగం జేయుచుందురుగా.
కక్కట! వారలందఱును నల్లెఱుంగంగలరే హుతాశనా! ౪

ఉ॥ అట్టు లెఱుంగనట్టిరులయందున నేను నొకండంగానం గ
న్పట్టంగలేక తత్త్వమును బెండ్లము బిడ్డలటన్న భ్రాంతి ను
న్నట్టిండనై తదర్థముగ నర్థముగూర్ప యతించు చర్థనన్
దొట్టి వినీచకృత్యములం దుండుదునైతింగదే హుతాశనా! ౫

చం॥ ఇదివఱ కెన్నిజన్మముల నెత్తితినో యుటం గానిచేంత యె
య్యదియెది యాచరించితినొ యాదురితంబున కర్థహీనమా
ఉదవసితంబునం దుదయమొందితి. చెందితిం బెక్కుకష్టముల్.
తుదకు ఋణాలపాలయితి. త్రోవ యిం కెయ్యదొకో హుతాశనా!

చం॥ వసుధం గొమాళ్ళకెల్ల ఋణవత్పిత శత్రువటందు. రందులో
నిసుంగులు మత్కుమారకులు. నేను ఋణంబును దీర్పకుండనే
అసువుల వీడినన్ ఋణదు లాకసిగందుల నాదునింటిలో
మసలంగనీయ. రాపిదపమాట వచింపంగదే హుతాశనా! ౭

ఉ॥ నిన్నడుగం బనేమియన నీ కెసలారు హిరణ్యరేతుఁడం
చెన్నికగన్న యాహ్వయ. మిఁకేరికి లే దది. నేతిబీరకా
యన్నవిధంబుగాక యది సార్థకమై మనునట్లు నన్ను సం
పన్నునిజేయుఁడీవనుచుఁ బ్రశ్నమొనర్చితి నిన్ హుతాశనా! ౮

ఉ॥ వడ్డికినిచ్చి యొద్ద యిలువాకిళు లగ్గముఁజేసికొందమన్
చెడ్డతలంపుతోడ నినుఁ జీఱి నుతింపను. మత్కుటుంబ మే
యడ్డములేక యైహికము లన్నియు నొందుట కర్హవిత్త మే
ర్పడ్డ నదే ఘనంబనుచు భావనచేసెదఁ జూ హుతాశనా! ౯

ఉ॥ అప్పదితీర్పఁగావలయు నన్నిటికన్నను మున్ను. లేనిచో
ముప్పుఘటిల్లఁగాఁగలదు. మున్పటిమాన్యము ముంచకుంచు లే
ఇప్పుడు మాన్యమిచ్చినటు లెంతు. ఋణే శుచిమంచుఁ గృష్ణుఁడే
చెప్పఁడె పూర్వమందున శుచీ! కృతసర్వరుచీ! హుతాశనా! ౧౦

ఉ॥ ఆర్జితమే యలంతి భువి. అయ్యదికూడ ఫలింప దంతగా
ఊర్జితవృష్టిలేక. ధరయుం గడుఁ దగ్గ ఫలించుదాని. కీ
తీ ర్జతయయ్యె నొక్కొకడు. దేశము నార్థికమైన దుస్థితిన్
జర్జరితం. బిఁకెవ్విధము సంస్కృతి నీఁదఁగలన్ హుతాశనా! ౧౧

ఉ॥ కాన ఫలింపఁజేతో మహి. కల్గఁగఁజేసెదో మేటి రాజస
న్మానము. నాదుపత్రికకు మంచిప్రచార మొసంగఁజేసెదో
దేనిని సల్పెదో సలిపి తీరిచి యప్పు కుటుంబరక్షకున్
న్యూనత లేకయుండునటు లోమఁగదయ్య నన్ హుతాశనా! ౧౨

చం॥ ఎఱుఁగను నీచయాచనము నేఁ బ్రథమంబుననుండికూడ. ఆ
తెఱఁ గిపుడిప్డు పూనినను దీరదు నాదు మనోరథంబు. ఏ
నరపతియందొ చొచ్చివెస నన్ ఫలితార్థునిజేయఁజూడవే
వరమదయాధనా! పతితపావనసంహననా! హుతాశనా! ౧3

మ॥ ధనమిచ్ఛేత్తు హుతాశనాత్తను నుడిం దత్త్వజ్ఞులెన్నట్టి య
మ్మునివర్యుల్ లిఖియించియుండిరి. ధనమ్మున్ భక్తు లర్థింప నీ
యనిచో నేమిటి కిట్లు నాశ్రయుదురు వా. రట్లౌట నీయర్థి నిన్
ధనయాచ్ఞం బొనరించె. తీర్పఁగదె నాదారిద్ర్య, మో పావకా!

గ్రంథకర్త.

2-1-53

Rs. 0-8-0.